Follow: @ANNTELUGU

ANN తెలుగు

19-05-2025

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 166 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సచివాలయంలో మిస్ వరల్డ్ ముద్దుగుమ్మల సందడి

### తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అందాల భామల సెల్ఫీలు

**తెలంగాణ రుచులతో అల్పాహార విందు**

**తెలంగాణ సంక్షేమపథకాలపై డ్రోన్ షో**

**హైదరాబాద్, మహా:** ప్రపంచ అందగత్తెలంతా హైదరాబాద్ నగరం ఆతిథ్యానికి ఫిదా అవుతున్నారు. రాష్ట్రంలో ప్రముఖ సందర్శనీయ ప్రదేశాలన్నింటిని చుట్టేస్తున్న సుందరీమణులు తాజాగా రాష్ట్ర సచివాలయ సందర్శనకు వెళ్లారు.

మిగతా 3లో

**టాప్ న్యూస్**

### యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విచారణలో దిమ్మతిరిగే నిజాలు

- పాకిస్థాన్ కు నాలుగుసార్లు వెళ్ళిన జ్యోతి
- పాకిస్థాన్ నిఘా అధికారులతో నేరుగా టచ్ లో
- నవాజ్ షరీఫ్ కుమార్తెతో కూడా భేటీ
- ఢిల్లీలోని పాక్ ఎంబసీ అధికారి డానిష్ తో తరచూ భేటీలు


03



### అత్యంత బాధాకరం..

- హైదరాబాద్ అగ్నిప్రమాదంపై రాహుల్ గాంధీ
- సీఎంకు ఫోన్ చేసిన మల్లికార్జున ఖర్గే

02




### నేను పాకిస్తాన్‌కి బావని

- ట్రోలింగ్ పై అసదుద్దీన్ ఓవైసీ సెటైర్లు..!

03







# హైదరాబాద్‌లో ఘోర విషాదం

## గుల్జారీ హౌస్ భవనంలో అగ్నిప్రమాదం

### అగ్నికీలల్లో 17 మంది మృతి.. ఆస్పత్రిలో మరికొందరు

- షార్ట్‌సర్క్యూట్ వల్లే భవనంలో మంటలు
- తెలవారగానే మంటల్లో ఆహుతైన బతుకులు
- చిన్నప్రమాదం.. భారీ ప్రాణనష్టం
- దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- ఎప్పటికపుడు ఆరా తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘటనాస్థలానికి డిప్యూటీ సీఎం భట్టి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం, దామోదర

*హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధిలో గుల్జార్ హౌస్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో చిక్కుకున్న కొంతమందిని వారు రక్షించారు. ప్రమాదం ధాటికి పలువురు స్పృహ కోల్పోయారు. బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా, హైదర్‌గూడ, డీఆర్‌డీవో ఆసుపత్రులకు తరలించారు. కాగా షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది.* - మహా, హైదరాబాద్

02



### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. అగ్నిప్రమాదంలో పలువురి మృతి తనను కలచివేసిందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు.

### భూ కబ్జాల నిరంజన్ రెడ్డి

**కృష్ణానది స్థలాన్ని ఆక్రమించాడు**

మానవపాడు మండలం చండూరులో భారీ అక్రమాలు

మాజీమంత్రిపై భగ్గుమన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



వివరాలు 2లో

### మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54 కోట్లు విడుదల

**రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు**

ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించడానికి మున్నేరుపాలేరు లింక్ కెనాల్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి జీవో 98 విడుదలైనట్లు తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న

మిగతా 3లో






### గుల్జార్ హౌజ్ ప్రమాదంపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దిగ్భ్రాంతి

హైదరాబాద్, మహా : చార్మినార్ ప్రాంతంలో జరిగిన ఘోరంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదం లో 17 మంది మృతి చెందగా పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ ఘటనపై మహేశ్ కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. అగ్ని ప్రమాదంలో 17 మృతి చెందడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### హైదరాబాద్‌లో పేలుళ్ళకు స్కెచ్

- కుట్రను భగ్నం చేసిన తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్
- భాగ్యనగరంలో పేలుళ్లకు విజయనగరంలో పదార్థాలు
- సౌదీ నుండి ఆదేశాలు.. బ్లాస్ట్ సూత్రధారి ఎవరు?

03



### గుల్జార్ హౌస్ బాధితులకు రూ.5 లక్షల పరిహారం

**ఈ దుర్ఘటన ఊహించనిది**

ఉస్మానియా ఆస్పత్రిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వివరాలు 2లో



### సంగారెడ్డిలో.. పాకిస్థాన్ ఏజెంట్

- ఆపరేషన్ ఘోస్ట్ సిమ్‌లో బట్టబయలు
- మన మధ్యే ఉంటూ.. పాక్ కు సమాచారం
- రాకెట్ చేదించిన అస్సాం పోలీసులు
- దేశ వ్యాప్తంగా ఏడుగురు అరెస్ట్

02








# హైదరాబాద్‌లో ఘోర విషాదం

## గుల్జారీ హౌస్ భవనంలో అగ్నిప్రమాదం

### అగ్నికీలల్లో 17 మంది మృతి.. ఆస్పత్రిలో మరికొందరు

- షార్ట్‌సర్క్యూట్ వల్లే భవనంలో మంటలు
- తెలవారగానే మంటల్లో ఆహుతైన బతుకులు
- చిన్నప్రమాదం.. భారీ ప్రాణనష్టం
- దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- ఎప్పటికపుడు ఆరా తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘటనాస్థలానికి డిప్యూటీ సీఎం భట్టి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం, దామోదర

*హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధిలో గుల్జార్ హౌస్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో చిక్కుకున్న కొంతమందిని వారు రక్షించారు. ప్రమాదం ధాటికి పలువురు స్పృహ కోల్పోయారు. బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా, హైదర్‌గూడ, డీఆర్‌డీవో ఆసుపత్రులకు తరలించారు. కాగా షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది.* - మహా, హైదరాబాద్

### మృతుల వివరాలు :

ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో రెండేళ్ల బాలుడుతో పాటు ఏడేళ్ల బాలిక కూడా ఉన్నారు. ఒక్కసారిగా ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా విషాదం అలుముకుంది. దట్టంగా పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. 1) ప్రహ్లాద్ (70), 2) మున్నీ (70), 3) రాజేందర్ మోదీ (65), 4) సుమిత్ర (60), 5) పంకజ్ (36), 6) శీతల్ (35), 7) వర్ష (35), 8) రజిని (32), 9) అభిషేక్ (31), 10) హమే (7), 11) ప్రియాన్స్ (4), 12) ఇద్దు (4), 13) రిషబ్ (4), 14) ఆరుషి (3), 15) అనుయాన్ (3), 16) ఇరాజ్ (2), 17) ప్రీతమ్ (ఏడాదిన్నర)



### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. అగ్నిప్రమాదంలో పలువురి మృతి తనను కలచివేసిందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు.

### ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ ఆరా

పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సీఎం ఆరా తీశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి సరైన వైద్య సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ప్రమాద ఘటనా స్థలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా సందర్శించారు.

### మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఏపీ సీఎం

గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం పట్ల ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

### ఘటనాస్థలానికి భట్టి, పొన్నం, దామోదర, షబ్బీర్ అలీ

అగ్నిప్రమాద సమాచారం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి ఆయన వివరాలు తెలుసుకున్నారు. అగ్నిమాపక డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రాలతో మాట్లాడి ఘటనపై ఆయన ఆరా తీశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఆదేశంతో మధిర పర్యటన రద్దుచేసుకుని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘటనాస్థలానికి చేరుకుని అధికారులతో మాట్లాడగా, క్షతగాత్రులకు వైద్యసేవలపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు.

### ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

"ఉదయం 6 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదమని ప్రాథమిక సమాచారం. ప్రమాదం చిన్నదే అయినప్పటికీ ప్రాణనష్టం ఎక్కువగా ఉంది. సహాయచర్యల్లో ఫైర్‌సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. సహాయక చర్యలు వెంటనే ప్రారంభించి ఉంటే బాగుండేది. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఫైర్‌సిబ్బందికి సరైన పరికరాలు ప్రభుత్వం అందించాలి. బాధితులకు కేంద్రం తరపున అండగా ఉంటామని భరోసా ఇస్తాం. బాధితులకు ఆర్థికసాయం అందేలా ప్రధానితో మాట్లాడతాను" అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



## అత్యంత బాధాకరం..

- హైదరాబాద్ అగ్నిప్రమాదంపై రాహుల్ గాంధీ
- సీఎంకు ఫోన్ చేసిన మల్లిఖార్జున ఖర్గే

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ అగ్ని ప్రమాద ఘటనపై కాంగ్రెస్ నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రమాదంలో ఎనిమిది మంది పిల్లలతో సహా 17 మంది చనిపోవడం అత్యంత బాధాకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రమాదంపై ఆరాతీశారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును సీఎం ఆయనకు వివరించారు. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఘటనాస్థలికి మంత్రులు వెళ్లినట్లు చెప్పారు.

## ఇరుకు మెట్లు.. దట్టమైన పొగ

### గ్రౌండ్ ఫ్లోర్‌లో నగల దుకాణం

మొదటి అంతస్తులో వ్యాపారి కుటుంబం.. సమ్మర్ హాలిడేస్ కు వచ్చిన బంధువులు
లోనికెళ్లే మార్గంలేక తలుపులు పగులగొట్టి రెస్క్యూ ఆపరేషన్




**మహా:** హైదరాబాద్ సిటీలోని చార్మినార్ సమీపంలో గుల్జార్ హౌస్ బిల్డింగ్ ప్రమాదంలో చాలా లోపాలు వెలుగుచూస్తున్నాయి. ఆ ఇంట్లో తరచూ విద్యుత్ సమస్య వచ్చిన విషయాన్ని అధికారులు గుర్తించారు. మంటలు అంటుకున్నప్పుడు లోనికి వెళ్లేందుకు కూడా సరైన మార్గం లేదు. ఇరుకు మెట్లు, దట్టమైన పొగ మధ్య ఫైర్ సిబ్బందికి లోనికి వెళ్లడం కష్టంగా మారింది. చివరకు తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లాల్సి వచ్చింది. ఈ గుల్జార్ హౌస్ భవనం మొదటి అంతస్తులో వ్యాపారి కుటుంబం నివాసముంటోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో నగల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. సమ్మర్ హాలిడేస్ సందర్భంగా వ్యాపారి వద్దకు బంధువులు వచ్చారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడం వల్ల ఇంట్లో పొగ కమ్ముకుంది. దీంతో ఊపిరాడక పలువురు ఘటనా స్థలంలో స్పృహ తప్పి పడిపోయారు. ఘటనాస్థలికి చేరుకున్న రెస్క్యూ బృందాలు మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాయి.

### సహాయక చర్యలకు ఆటంకం

ఇంట్లోకి పొగ చేరడంతో పాటు ఒకే మెట్ల మార్గం ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. నిచ్చెనలను ఉపయోగించి ఫస్ట్ ఫ్లోర్‌కు అగ్నిమాపక సిబ్బంది వెళ్లారు. ఇంట్లోకి చేరే మార్గం లేకపోవడంతో తలుపులు పగులగొట్టి స్పృహ తప్పి ఉన్న పలువురిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని అంబులెన్స్‌లలో వివిధ హాస్పిటల్స్‌కు తరలించారు. వారిలో కొంతమంది మార్గమధ్యలోనే మృతిచెందారు. ఇప్పటివరకు 17మంది చనిపోగా పలువురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## భూ కబ్జాల నిరంజన్ రెడ్డి

### మాజీమంత్రిపై భగ్గుమన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

**వనపర్తి, మహా :** మాజీమంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కృష్ణానది స్థలాన్నిఆయన ఆక్రమించారని విమర్శించారు. ఆదివారం వనపర్తిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మెగారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆ నది పరివాహక ప్రాంతంలో మట్టిని తోడేస్తూ, దుర్వినియోగం చేస్తూ ఆయన భూ కబ్జాల నిరంజన్ రెడ్డిగా మారారని ఆరోపణలు చేశారు. గద్వాల జిల్లా మానవపాడు మండలం చందూరు శివారులోని సర్వే నంబరు 57లో విలువైన భూమిని నిరంజన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కబ్జా చేశారని మండిపడ్డారు. వారు ఆ భూమిని కబ్జా చేసినట్లు ఆధారాలతో సహా నిర్ధారణ అయిందని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి రూ.25 లక్షల సబ్సిడీ తీసుకుని ఆయన బిడ్డల పేర్ల మీద ఆ భూమిని మార్చుకున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ



వనపర్తి నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరంజన్ రెడ్డి వ్యవహారాన్ని ఆధారాలతో సహా బట్టబయలు చేశామని అన్నారు. నిరంజన్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్ సస్పెండ్ చేస్తారా, సమర్థిస్తారా తేల్చాలంటూ సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో 90 శాతం పనులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి చేశామని నిరంజన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డిలో.. పాకిస్థాన్ ఏజెంట్

**మహా:** మన మధ్యే ఉంటూ ఉగ్రవాదులకు ఇక్కడి సమాచారాన్ని లీక్ చేస్తున్న వారిపై కూపీలాగే పనిని కేంద్ర నిఘావర్గాలు మొదలుపెట్టాయి. అస్సాం పోలీసులు చేసిన ఆపరేషన్ లో సంగారెడ్డిలో ఉన్న పాకిస్థాన్ ఏజెంట్ బయటపడ్డాడు. సైబర్ నేరాలు మరియు అనుమానిత దేశ వ్యతిరేక కార్యకలాపాలపై విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటూ, అస్సాం పోలీసులు 'ఆపరేషన్ ఘోస్ట్ సిమ్' అనే ఆపరేషన్ కోడ్ పేరుతో ఒక అధునాతన నకిలీ సిమ్ కార్డ్ రాకెట్‌ను బట్టబయలు చేసి, ధ్వంసం చేశారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో ఉగ్రమూలాలు ఉండడం రాష్ట్రంలో కలకలం రేపుతున్నాయి. కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో అస్సాంకు చెందిన ఇస్లాంను తాజాగా అరెస్ట్ అరెస్టు చేశారు. ఈనెల 14న ఇస్లాంను అస్సాం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇస్లాం గొల్లపల్లిలో కొద్దిరోజులుగా మేస్త్రీగా పని చేస్తున్నారు. అతను అస్సాంలోని ఓ మొబైల్ షాపులో గుర్తింపు కార్డులు లేకుండా సిమ్ కార్డులు అమ్మినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఆ నకిలీ సిమ్ కార్డులను పాకిస్తానీలకు అమ్మినట్లు అనుమానం వ్యక్తం అవుతోంది. భారత సైన్యంలోని గజరాజ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ యూనిట్ అందించిన కీలకమైన నిఘా ఆధారంగా ఈ ఆపరేషన్ ప్రారంభించారు. తద్వారా ఇండియా సెక్యూరిటీ సమాచారాన్ని పాక్ వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేసినట్లు గుర్తించారు. ఆపరేషన్ ఘోస్ట్ సిమ్‌లో బయటపడ్డ ఇస్లాం బాగోతం బయటపడ్డట్లు తెలుస్తోంది. ఆపరేషన్ ఘోస్ట్ సిమ్‌లో ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఏడుగురు అరెస్ట్ అయ్యారు. అరెస్ట్ అయిన వారంతా అస్సాంకు చెందిన వారిగా గుర్తించారు. ఇండియా ఫోన్ నెంబర్లతో పాకిస్తాన్‌లో వాట్సప్ అకౌంట్లు క్రియేట్ చేసినట్లు తెలుస్తోంది.



### గుల్జార్ హౌస్ బాధితులకు రూ.5 లక్షల పరిహారం

- ఈ దుర్ఘటన ఊహించనిది
- ఉస్మానియా ఆస్పత్రిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా:** గుల్జర్ హౌస్ ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. చనిపోయిన వారికి రూ.5 లక్షలు పరిహారం ప్రభుత్వం ప్రకటించిందని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పాట్ కి చేరుకున్నారన్నారు. ఉదయం 6:16 కి ఫోన్ వస్తే..:6:17 కి స్పాట్ కు ఫైర్ సిబ్బంది చేరుకున్నారన్నారు. 70 మంది ఫైర్ సిబ్బంది, 11 ఫైర్ ఇంజన్‌లు సహాయచర్యల్లో పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమాలన్నీ అయ్యాక ఈ ఘటన పై పూర్తి విచారణ చేయిస్తామని, ఇలాంటి ఘటనలు తరుచుగా జరుగుతున్నాయని, వీటి పై ఇప్పటికే సీఎం రెండు సమీక్షలు చేశారన్నారు. ఈ ఘటన జరిగిన తరువాత సీఎం సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారని, పోయిన ప్రాణాలు తీసుకురాలేక పోయినా ప్రభుత్వం అ కుటుంబాలకి అండగా ఉంటుందన్నారు.

# సచివాలయంలో మిస్ వరల్డ్ ముద్దుగుమ్మల సందడి

**తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అందాల భామల సెల్ఫీలు.. తెలంగాణ రుచులతో అల్పాహార విందు.. తెలంగాణ సంక్షేమపథకాలపై డ్రోన్ షో**



(మొదటిపేజీ తరువాయి)

మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ స్వాగతం పలికింది. సుందరాంగులు ఆ ప్రాంతమంతా ఆనందంగా కలియతిరిగారు. అక్కడ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నమస్కరించిన సుందరీమణులు ఫొటోలకు పోజులిచ్చారు. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. వీరి రాక సందర్భంగా తెలంగాణ స్పెషల్ వంటకాలతో రాష్ట్ర ప్రభుత్వం తేనీటి విందు ఏర్పాటు చేసింది. వచ్చిన వారంతా తెలంగాణ వంటకాలు రుచి చూశారు. చివర్లో వెయ్యి డ్రోన్లతో ఏర్పాటు చేసిన డ్రోన్ షోని మిస్ వరల్డ్ కంటిస్టెంట్‌లు ఆసక్తిగా తిలకించారు. ఇందులో డ్రోన్ల ద్వారా తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించారు. ఈ షోలో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500 గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి లాంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ ఆకృతుల్లో డ్రోన్లను ప్రదర్శించారు. మువ్వన్నెల జెండా రంగుల్లో, విద్యుత్ దీపకాంతుల్లో రాష్ట్ర సచివాలయం వెలుగులీనింది. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, చీఫ్ సెక్రటరీ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.




### మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు

## రూ.162.54 కోట్లు విడుదల

**రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు**

ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ తీసుకున్న తాజా నిర్ణయంతో వృథాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టీఎంసీలు పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. అలాగే.. పాలేరు లింక్ కెనాల్‌కు నిధులు విడుదల చేసిన సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

### అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణకు

## ఆదేశించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా:** చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌజ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

### యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విచారణలో

# దిమ్మతిరిగే నిజాలు

**పాకిస్థాన్‌కు నాలుగుసార్లు వెళ్ళిన జ్యోతి**

పాకిస్థాన్ నిఘా అధికారులతో నేరుగా టచ్‌లో

నవాజ్ షరీఫ్ కుమార్తెతో కూడా భేటీ

ఢిల్లీలోని పాక్ ఎంబసీ అధికారి డానిష్ తో తరచూ భేటీలు



**ఢిల్లీ, మహా:** భారత్‌లో ఉంటూ పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేసిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గురించి సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ అనే అధికారి ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నట్టు ఆమె యూట్యూబ్ వీడియోల్లో బయటపడింది. భారత ఆర్మీకి చెందిన సున్నితమైన సమాచారాన్ని ఆమె పాక్‌కు చేరవేసిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. డానిష్ సహకారంతో 4 కంటే ఎక్కువ సార్లు ఆమె పాక్‌లో పర్యటించిందని పేర్కొన్నాయి. పాకిస్థాన్ నిఘా వర్గాలకు చెందిన ఓ అధికారితో సన్నిహిత సంబంధం కొనసాగించి ఇండోనేషియా కూడా వెళ్లి వచ్చినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉన్న జ్యోతి మల్హోత్రాకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా ఓ వీడియోలో దిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ అనే దాయాది అధికారి ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఇఫ్తార్ ఏర్పాట్లను ప్రస్తావిస్తూ సూపర్‌గా దూపర్‌గా ఉన్నాయని ఆమె కొనియాడింది. ఈ ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. దిల్లీలోని పాక్ ఎంబసీలో ఇఫ్తార్ కార్యక్రమానికి వచ్చిన మిగతా వారితో జ్యోతి మల్హోత్రా కొంత సేపు మాట్లాడింది. వారిలో ఎవరైనా పాకిస్థాన్‌కు వెళ్లారా అని అడిగింది. వెళ్తే ఆ అనుభవాన్ని పంచుకోవాలని కోరింది. తనకూ పాకిస్థాన్‌కు వెళ్లాలని ఉందనీ కార్యక్రమానికి హాజరైన వారితో పేర్కొంది.

**పాకిస్థాన్ నిఘా వర్గాల అధికారులతో టచ్‌లో**

డానిష్ సహకారంతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు 4 కంటే ఎక్కువసార్లు వెళ్లినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రా యూట్యూబ్ ఛానెల్‌లో ఆమె పాకిస్తాన్ పర్యటనను డాక్యుమెంట్ చేసిన అనేక వీడియోలు ఉన్నాయి. వాటిలో "పాకిస్థాన్‌లో భారత అమ్మాయి", "లాహోర్‌ను అన్వేషిస్తున్న భారత అమ్మాయి", "కటాస్ రాజ్ ఆలయంలో భారత అమ్మాయి", "పాకిస్థాన్‌లో లగ్జరీ బస్సును నడిపిన భారత అమ్మాయి" వంటి శీర్షికలు ఉన్నాయి. పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ షరీఫ్‌ను ఈ యూట్యూబర్ కలిసినట్టు ఓ ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో లభ్యమైంది. ఢిల్లీలోని పాకిస్థాన్ ఎంబసీలో డానిష్‌తో ఈ యూట్యూబర్ చాలా సార్లు కలిసినట్టు పోలీసుల విచారణలో తేలింది. పాకిస్థాన్ నిఘా వర్గాల అధికారులతో టచ్‌లో ఉందని తేలింది. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌ను ఉపయోగించి భారత ఆర్మీకి చెందిన సున్నితమైన సమచారాన్ని పాక్‌కు చెరవేసినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. జ్యోతి మల్హోత్రా జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ సహా కొన్ని ప్రాంతాల్లో పర్యటించింది. ఈ నేపథ్యంలోనే మరింత లోతుగా ఆమెను విచారిస్తున్నట్టు తెలుస్తోంది. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ, భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా ఆరుగురిని పోలీసులు ఇంతకుముందు అరెస్టు చేశారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**ఇదీ జ్యోతి బ్యాక్‌గ్రౌండ్ ?**

జ్యోతి మల్హోత్రా ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. హర్యానాలోని హిసార్‌కు చెందినప్పటికీ ఆమె కుటుంబం ఢిల్లీలో ఉంటోంది. యూట్యూబ్‌లో జ్యోతి మల్హోత్రాకు 3.7 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 1.3 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. పాక్ అధికారుల సాయంతో నాలుగు కంటే ఎక్కువ సార్లు దాయాది దేశంలో ఆమె పర్యటించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో ఆమె అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన ఓ అధికారితో ఆమె సన్నిహిత సంబంధం కొనసాగించిందని, ఇండోనేషియా కూడా వెళ్లొచ్చిందని తెలిపారు.

### డానిష్ సూచనతోనే...

భారత్‌కు వచ్చిన తర్వాత డానిష్‌తో జ్యోతి మల్హోత్రా సంప్రదింపులు కొనసాగించినట్టు పోలీసులు తెలిపారు. అతడి సూచన మేరకు, అహ్వాన్ అనే వ్యక్తిని ఆమె కలుసుకుందని చెప్పారు. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేసినట్లు ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు. జ్యోతి మల్హోత్రాకు చెందిన ఫోన్, ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె బ్యాంకు ఖాతా లావాదేవీలను పరిశీలిస్తున్నారు. గూఢచర్యం కేసులో ఎక్కువగా వినిపిస్తున్న డానిష్ అనే పాక్ ఎంబసీ అధికారిని ఈ నెల 13న భారత్ బహిష్కరించింది. గూఢచర్యం ఆరోపణలతో డానిష్‌ను బహిష్కరించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి.

# హైదరాబాద్‌లో పేలుళ్ళకు స్కెచ్

**కుట్రను భగ్నం చేసిన తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్**

భాగ్యనగరంలో పేలుళ్ళకు విజయనగరంలో పదార్థాలు


సౌదీ నుండి ఆదేశాలు.. బ్లాస్ట్ సూత్రధారి ఎవరు?

**హైదరాబాద్, మహా**

హైదరాబాద్‌లో మరో భారీ దాడికి ఉగ్రవాదులు ప్లాన్ చేశారు. అయితే.. కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు వారి కుట్రను భగ్నం చేశారు. పక్కాగా స్కెచ్ చేసి వారిని పట్టుకున్నారు. విజయనగరానికి చెందిన సిరాజ్, హైదరాబాద్‌కు చెందిన సమీర్ హైదరాబాద్‌లో భారీ దాడులకు పాల్పడ్డట్లు నిర్ధారించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అయితే.. పోలీసుల విచారణలో పలు కీలక వివరాలు వెల్లడైనట్లు తెలుస్తోంది. భాగ్యనగరం పేలుళ్లు జరపడం కోసం సిరాజ్ విజయనగరంలో పేలుడు పదార్థాలు కొన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ ఉగ్రవాదులకు సౌదీ అరేబియా నుంచి ఆదేశాలు వచ్చినట్లు పోలీసులు తేల్చారు. అయితే.. ఈ బ్లాస్ట్ వెనుక ఉన్న అసలు సూత్రదారి ఎవరు? ఎక్కడెక్కడ పేలుళ్లకు వీరు ప్లాన్ చేశారు? స్థానికంగా ఇంకా ఎవరైనా వీరికి సహకరించారా? అన్న కోణంలో విచారణ చేపట్టారు.

**మళ్ళీ 15 ఏళ్ళ తర్వాత దారుణానికి పన్నాగం**

2013 ఫిబ్రవరి 21న హైదరాబాద్ లోని దిల్సుఖ్‌నగర్ ప్రాంతంలో రెండు చోట్ల ఉగ్రవాదులు పేలుళ్లకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 18 మంది ప్రాణాలు కోల్పోగా.. 131 మంది గాయపడ్డారు. ఇండియన్ ముజాహిద్దీన్ సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడింది. ఈ నిందితులకు ఉరిశిక్షను ఖరారు చేస్తూ గత నెల 8న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల తర్వాత దాదాపు 15 ఏళ్లకు మళ్లీ రాష్ట్రంలో ఉగ్రవాదులు పేలుళ్లకు ప్లాన్ చేశారన్న వార్త సంచలనంగా మారింది.



తప్పిన ముప్పు..

పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రసంస్థలు, వాటి స్థావరాలపై అటాక్ చేయడం తెలిసిందే. ప్రతిదాడులకు దిగిన పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేయడం, ఆ దేశ ఎయిర్‌బేస్‌లు ధ్వంసం చేయడం చూస్తూనే ఉన్నాం. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రాలన్నీ అలర్ట్‌గా ఉండాలని ఇటీవల ఆదేశించింది కేంద్రం. పాకిస్థాన్ ప్రేరేపిత స్లీపర్ సెల్స్ యాక్టివ్ అయ్యే ప్రమాదం ఉందని.. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని మోదీ సర్కారు హెచ్చరించింది. ఈ తరుణంలో హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్ర పన్నడం కలకలం సృష్టించింది. అయితే తెలంగాణ పోలీసులు అలర్ట్ అయ్యారు. బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసిన ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకొని ముప్పును తప్పించారు. దీంతో పోలీసుల మీద ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి.

# నేను పాకిస్తాన్‌కి బావని

**ట్రోలింగ్స్ పై అసదుద్దీన్ ఓవైసీ సెటైర్లు..!**

**మహా:** పహల్గాం దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్రానికి మద్దతుగా నిలిచిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీపై పాకిస్తాన్ లో ట్రోలింగ్స్ పెరిగాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో తనపై ట్రోలింగ్స్ కు దిగుతున్న పాకిస్తాన్ ను ఉద్దేశించి అసదుద్దీన్ ఓవైసీ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను పాకిస్తాన్ దుల్హే భాయ్ ని (బావని) అని తాను సరదాగా వ్యాఖ్యానించారు. తాను మాత్రమే వారికి బావని అన్నారు. వాళ్లకు తనంత అందగా ఉన్న వ్యక్తి దొరకడన్నారు. వాళ్ళకు భారత్ లో మాత్రమే తన లాంటి వ్యక్తులు కనిపిస్తారన్నారు. అలాగే తనను చూస్తూ ఉండాలని, తన మాట వింటూ ఉండాలని పాకిస్తాన్ ట్రోలర్లకు ఓవైసీ సెటైర్లు వేశారు. అది మీ జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. మీ మెదడులోని గడ్డి తొలగిపోతుందని, మీ అజ్ఞానం అంతమవుతుందని హైదరాబాద్ ఎంపీ వ్యాఖ్యానించారు.




## ముమ్మాటికీ విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమే

**ఎంపీ ఓవైసీ భగ్గు**

**చాలా రోజులుగా విద్యుత్ లైన్లలో మంటలు**

చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం ఉదయం జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై స్థానిక ఎంపీ అససుద్దీన్ ఓవైసీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి ముమ్మాటికీ విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ భవనంలో అనేక రోజులుగా విద్యుత్తు లైన్ లో మంటలు వస్తున్నాయని, ఈ సమాచారాన్ని స్థానికులు ఎన్నిసార్లు మొత్తుకున్నా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించలేదన్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలపై అవగాహన లేకపోవటంతో ప్రజలు కూడా మిన్నకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓవైసీ డిమాండ్ చేశారు.



# సిటీలో మరో అగ్నిప్రమాదం

**మైలార్ దేవ్ పల్లిలో 53 మంది సేఫ్**

**హైదరాబాద్ సిటీ, మహా :** హైదరాబాద్ చార్మినార్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన మర్చిపోక ముందే నగరంలో మరో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మైలార్ దేవ్ పల్లిలో ఓ భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో భవనంలో 53 మంది ఉండగా భవనం నుండి బయటకు వెళ్లే మెట్ల దగ్గరే ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో బాధితులు అంతా టెర్రస్ పైకి ఎక్కి ఆందోళన చెందారు. దీంతో వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని 53 మందిని రక్షించారు.

## తెలంగాణ మందుబాబులకు బిగ్ షాక్

**భారీగా మద్యం ధరలు పెంపు**



**హైదరాబాద్, మహా :**

తెలంగాణలో మందుబాబులకు సర్కారు సండే షాకిచ్చింది . రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ ధరలు భారీగా పెంచింది. పెంచిన ధరలు సోమవారం నుంచే అమల్లోకి వస్తాయని పేర్కొంది. క్వార్టర్‌పై రూ.10, హాఫ్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. చీప్ లిక్కర్, బ్రీజర్ ధరల్లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇటీవలే బీర్ల పెంచగా, తాజాగా లిక్కర్ పెంచింది. దీనిపై మందుబాబులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### బీర్ల ధరలు...

| బీరు | ప్రస్తుత ధర | కొత్త ధర |
|---|---|---|
| కేఎఫ్ లైట్ | 150 | 172.5 |
| కేఎఫ్ ప్రీమియం | 160 | 184 |
| హేవార్డ్స్ | 160 | 184 |
| టూబర్గ్ లైట్ | 185 | 212.75 |
| కేఎఫ్ అల్ట్రా | 210 | 241.5 |
| బడ్వైజర్ లైట్ | 210 | 241.5 |
| కేఎఫ్ అల్ట్రా మ్యాక్స్ | 220 | 253 |
| బడ్వైజర్ మ్యాగ్నం | 220 | 253 |
| టూబర్గ్ స్ట్రాంగ్ | 240 | 276 |

### అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ సాయం

**హైదరాబాద్ :** రాష్ట్ర సాధన కోసం ప్రాణార్పణ చేసిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. కిష్టయ్య కూతురు వైద్య విద్య కోసం కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు . ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి తన సహాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు కేసీఆర్. ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లి నివాసంలో అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని అన్నీ తానై కేసీఆర్ ఆదుకుంటున్న విషయం తెలిసిందే. కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కేసీఆర్ ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైద్య విద్యలో ఆసక్తి కనబరిచిన ప్రియాంకను ఇప్పటికే కేసీఆర్ ఎంబీబీఎస్ చదివించారు.

# నిత్యసంధ్య

ఆటలు పోనూ
బడిలో ఆరు పాఠాలు
కాలేజీలో మూడు
యూనివర్సిటీలో రెండు.
సాయం సంధ్యలో ఒకటే అనిపిస్తుంది కానీ
బోలెడు ప్రకృతి పాఠాల సారాంశం
ప్రతి రోజూ ముగింపులో


అంతరంగపు శిరస్సు మీద
పూలు గుప్పడానికి వస్తాయనుకుంటా
సంధ్యలు
రోజూ నిర్ణీతంగా వచ్చి
ప్రతి రోజూ కొత్తగా వేణువులూది
పోతుంటాయి
ఆవరణాన్నిబట్టి శృతి
అంతఃకరణాన్నిబట్టి స్వరం.
గానాన్ని ఆస్వాదిస్తుంటారంతా

శతాబ్దాలుగానూ కొత్తగానే
గమకాలెత్తే విహ్వాల గానమిది
ఒక్కనాటికి మరోనాడు ఏ పొంతనా ఉండదు
సృష్టి వైవిధ్యానికి
ఇంతటి సంక్షిప్తిని ఎప్పుడూహించాం

మొలకలెత్తలేని రోడ్డుమీదా
జుమ్మని జడివాన
ముద్దుముద్దుగా ముద్దయ్యే
ముగ్ధమీదా చినుకు
దిగిపోతున్న ఎర్రటి ఎండ
గజగజ లాడించే సర్రని లయాపవనం
ఎరగాలి దుమ్ము...
ఒక్కటేమిటి సర్వం
ఒకసారి
ఒక్కటొక్కటిగా
ఓసారి
కలగాపులగంగా
వెరసి సంధ్య
నిత్యవంధ్య



-ఏనుగు నరసింహారెడ్డి,
8978869183




## విస్మృత బీసీ సాహిత్యం

# గవండ్ల రాజలింగం కవి

నిజాంల పాలన (1724-1948)లో మతాలకతీతంగా ప్రజలు, అధికారులూ తెలుగుపై కన్నా ఉర్దూ భాషా, సాహిత్యాలపై ప్రేమ ఎక్కువగా ప్రకటించిన విషయం వాస్తవం. ఉర్దూ అధికార భాష కావడంతో అవసరార్థం దాన్ని నేర్చుకొని ప్రచారం చేసిన వారిలో అన్ని మతాల వారున్నారు. అయితే తెలుగుకు ప్రత్యేకంగా ప్రోత్సాహం ఏ మాత్రం లేకపోయినప్పటికీ ఇక్కడి స్థానిక కవులు, రచయితలు ఈ సమయంలో కొన్ని వందలమంది సృజనాత్మక రచనలు చేసిండ్రు. మదరాసు లాంటి దూర ప్రాంతానికి పోయి పుస్తకాలు అచ్చొత్తించిండ్రు. ఇట్లా సృజన చేసిన వారిలో బ్రాహ్మణులతో పాటు బీసీలూ ఉన్నారు. వీధి బడుల్లో మాత్రమే తెలుగు నేర్చుకొని సృజన చేసిన ఈ కవి పండితులు ఆనాడు ఏటికి ఎదురీదినారంటే అతిశయోక్తి కాదు. అట్లాంటి వారిలో మనం మరిచిన ముఖ్యుడు గవండ్ల రాజలింగకవి.

రాజలింగ కవి మెదక్ జిల్లా నరసింహులు పేటలో బహుశా 1850 ఆ ప్రాంతంలో జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు మల్లమాంబ, రాజయ్య. గవండ్ల (గౌడమనుకుల) కులములో పుట్టిన రాజలింగ కవి యక్షగానాలు రాసిండు. ఈయన రాసిన యక్షగానాల్లో మనకు ఇప్పుడు తెలుస్తున్నవి మూడు. అవి రుక్మాంగద చరిత్ర, హరిశ్చంద్ర మహారాజు చరిత్రము, పుణ్యాంగద చరిత్ర. ఇందులో మొదటి పుస్తకం 'రుక్మాంగద యక్షగాన చరిత్ర' పుస్తకము 1889లో మదరాసులో ప్రచురితమయింది. ఈ పుస్తకం హక్కులు సికింద్రాబాద్‌కు చెందిన శిరం ఘంటయ్య, నంబూరు సుబ్బారావులు సంపాదించి ప్రచురించారు. ఈ పుస్తకం ముఖపత్రంపై ఇట్లా రాసి ఉంది. ''గ్రంథకర్త వలన స్వాతంత్ర్యము పొందిన సెకింద్రాబాదా శిరం ఘంటయ్య, నంబూరు సుబ్బారావు గార్ల వలన శైవ సిద్ధాంత ముద్రాక్షర శాలయందు ముద్రిపించి ప్రచురించబడె(డి )యె' అని ఉన్నది. దీని వెల నాలుగణాలు.

మరో పుస్తకం హరిశ్చంద్ర మహారాజు చరిత్రము యక్షగానాన్ని సికింద్రాబాదుకు చెందిన కంభముపాటి ఉదయాచలము ప్రచురణ హక్కులు సాధించుకొని చెన్నయ్‌లోని శ్రీ వెంకటేశ్వర ముద్రాక్షరశాలలో 1902లో అచ్చొత్తించారు. (యస్.వి.జోగారావు; యక్షగాన వాఙ్మయ చరిత్ర). సుంకిరెడ్డి నారాయణరెడ్డి తన ముంగిలి పుస్తకంలో హరిశ్చంద్రమహారాజు చరిత్రము 1900 సంవత్సరములో మొదటి సారి ప్రచురించారని పేర్కొన్నారు. ''కవర్ పేజి మీద ఇతని ఇంటిపేరు ''గన్ల'' అని ఉన్నది. గవండ్లకు ఇది ఉచ్చారణ భేదం కావచ్చు. సికింద్రాబాదు నివాసస్థుల''యిన రాజూరి రామన్న, గ్యాద బుచ్చయ్య దీనిని మొదటి తూరి ప్రచురించినారు.'' (సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ముంగిలి; పే. 715). అంటే పుస్తకం అచ్చయిన రెండేళ్లకే పునర్ముద్రణ అయ్యిందని అర్థమవుతున్నది. మరో పుస్తకం పుణ్యాంగద చరిత్రను మద్రాసు వెస్టు వార్డు ప్రచురణ సంస్థ 1953లో ప్రచురించింది. అయితే ఇది ఎన్నో ముద్రణో కూడా తెలియదు. బహుశా 1953 నాటికి రచయిత మరణించి ఉండవచ్చు. ఈయన గురువు సిద్ధపుర (సిద్దిపేట)కు చెందిన ఘట్టుపల్లి కుమారస్వామి. రుక్మాంగద చరిత్రలోని రచనలను బట్టి కవి శ్రీశైల మల్లికార్జునుడి భక్తుడిగా కనబడుతున్నది.

రుక్మాంగద చరిత్ర విదిశా దేశ రాజు రుక్మాంగదుడు, ఆయన భార్య సంధ్యావళి వారి కుమారుడు ధర్మాంగదుడు ప్రాణత్యాగానికి సంబంధించిన చరిత్ర. కథ ప్రసిద్ధమైనది. ఇక హరిశ్చంద్ర మహారాజు కథ కూడా అందరికీ తెలిసిందే! గౌరన కృతికి అనుకరణ. మరో యక్షగానం 'పుణ్యాంగద చరిత్ర'లో ''చోళదేశరాజ పుత్రుడైన పుణ్యాంగుని రథము క్రిందపబడి యొక గోవత్సము మడియుటయు నందుపై రాజు పుత్రునికి మరణశిక్ష విధించుటయుఁ బుణ్యాంగ పత్ని పతివ్రత చంద్రావతి ప్రార్థనపై శివుడు ప్రత్యక్షమై వారెల్లరకు గైలాస మను గ్రహించుట నను కథ గలది.'' అని జోగారావు రాసిండు.

ఈ మూడింటి లోనూ తెర దరువులు, ద్విపదలు, కీర్తనలు, పద్యాలు, వాక్యాలు, సంది వచనములున్నాయి. అన్నీ కూడా సరళ సుబోధకంగా ఉన్నాయి.

గీ. వసుధ సిద్ధపురీ వర వాసులైన
ఘట్టుపల్లి కుమా రాఖ్య గల్గు గురు
చరణముల నెప్పుడు నాదు హృత్సీమయందు
దురితములు కరుణ తోడగ ద్రోచీ బ్రోవ

కీర్తన/ఆటతాళం
స్వర్గామునందున సతతాము నుండేము సన్నుతాంగి
అనర్గళముగ పాటలాటాలు సల్పేము సన్నుతాంగి
॥1॥
చక్కాని వారిలో చక్కాని దానాను సన్నుతాంగి
మమ్ము నిక్కాముగ దేవనికరాము మెత్తురే సన్నుతాంగి
॥2॥
మణిభూషణంబులు ఘనముగ ధరీయించి సన్నుతాంగి
యెపడు సునయోక్తులను బలకుచుందుము వినవె వో సన్నతాంగి
॥3॥
తాపాసులను భ్రాంతతగను జెందించేము సన్నుతాంగి
సకల వ్యాపారములు గలిగి వర్తించె వారాము సన్నుతాంగి
॥4॥
ధర శ్రీశైలేశు మరువాక దలతుము సన్నుతాంగి
పూర్ణ కరుణచె రాజలింగమును రక్షించగ సన్నుతాంగి
॥5॥

గీ. రమణిరొ తెరవెడలియు రాజతముగ
వచ్చినటువంటి వార్తయు వరుసతోను
సరసముగ జెప్పెదను వీను సభలనున్న
జనుల కానందమును గాగ జతుర మతిని

ద్విపద
చెలియరో మా వార్త జెప్పేద వినావె
బలు మోదమును జెది భావిరో యిపుడు
నాకమునందున నతివ మా వునికి
ప్రాకటమౌనధికసంపన్నత్వ మొంది
అతివరో నుంచు మానందంబుగాను
చతురులమనియు నిర్జతులు మెచ్చెదారు
కనకభూషణములు ఘనముగా మేము
అనయము ధరియించీ అందంబుతోను
ధారుణి శ్రీశైల ధాముని దలచు
చారూఢీగను నుండె అతవిల మంచు

క. సుర రాజసభలో నాడుదు
మురిపెంబును గలిగి యుందు ముదితరొ యిపుడున్
సరసముగ పాటబాడెద
సరసిజముఖి యూర్వశంద్రు సఖి నా..రూ...

గీ. మరియు విను ఘట్టు పల్లి కుమారస్వామి
గురు కృపను రచియించె నరహరి పురపుమన
రాజలింగని సతతము రక్షజేయు
శ్రీగిరీశుని మదిలోన చేతు స్మరణ

చౌకం
రామ శ్రీరఘు రామ రామా రామా
రామ సంగర భీష వో రఘు రామ ॥1॥
తాటకాంతక రామా రామ హాతిక
చల ధర రామా రామా
॥2॥
ముని సతి శాప విమోచన రామా
ఘనుడవు నీ భువిగద సే శ్రీ రామా ॥3॥
అపరాధుల మేమయ్య
శ్రీరామ కృప వుంచు డెపుడు కోదండ రామ ॥4॥
కుంభినీ శ్రీగిరి కోరిక నుండు
రామ అని కేశులు మిత్రుడౌ శ్రీ రామా
॥5॥

అని రుక్మాంగద చరిత్రలో వివిధ దరువులు, పద్యాల రూపములో కథను రక్తి కట్టించాడు.

హరిశ్చంద్ర మహారాజు యక్షగానము ''జ్ఞానానంద మయం దేవం నిర్మల స్పటికాకృతిం'' అనే శ్లోకముతో ప్రారంభమై, సరస్వతీ ప్రార్థనతో కథ ప్రారంభమవుతుంది.

ఇంద్రుని వాక్యము ద్విపద కళ్యాణిరాగములో ఇట్లా చెప్పబడిరది.

''భానుకోటి ప్రభా భాసురంబైన
యా నాకమున కేనునధిపతి నగుచు
నమరావతి యను వాఖ్య చెన్నొందు
క్రమమున తత్పురి ఘనతర మహిమ
వర్ణింప తరమౌనే వాణీశునకైన`
స్వర్ణ మయంబగు సాల శోభిల్లు
దళ దళమని పైడి తళుకుల మించి
నెలరాల తిన్నెల నీడలు దోచు
నీలాల కంబాలు నిర్మల స్పటిక సాల''

ఇట్లా రాగ తాళ యుక్తంగా వృత్తములతో, పాటలతో రమణీయమై ఉత్సాహంగా నాటకము సాగుతుంది.

''దేవినే చెంద్రామతి దేవినే
దేవినేని షద్భావము తోడుత
భూవిభు శేవయు పొందగ సల్పేటి ॥దేవినే॥
యింతీనే సుమ సముదయా బంతినే
సంత్తసమున బుధ సంతతి మెచ్చగ
పంతము వదలియు భక్తియు గల్గిన ॥దేవినే॥
భామానే ఘనాజిత సోమానే
భూమి కొంత సుస్తోమము
మెచ్చగ నామది పతివ్రత నేమము గల్గిన ॥దేవినే॥
(సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ముంగిలి, 2009. పే. 715)

రుక్మాంగద చరిత్ర గ్రంథాంతమందు తన గురించి రాసిన గద్యలో ఇట్లా పేర్కొన్నాడు. ''ఇది శ్రీశైల మల్లికార్జున పారసరోజేందిరి రాయమనుండును, పండితారాధ్య ఘట్టుపల్లి వంశపయః పారావార రాకా సుధాగరులగు కుమారస్వామి గురువర పాద కటాక్ష లబ్ధుండును, మెతుకు జిల్లా నారసింహపేట నివాసించు మనుకుల రాజయాఖ్య మల్లమాంబా తనుజుండును, నగు రాజలింగాఖ్యునిచే రచయించబడిన రుక్మాంగద చరిత్ర యక్షగానము, శికింద్రాబాదా నివాసులగు నంబూరు సుబ్బారావు, శిరం ఘంటయ్య గారలకు ముద్రించుకొనుట సర్వ స్వాతంత్ర్యంబుల నివ్వంబడియే. రుక్మాగంద చరిత్ర యక్షగానము.'' అని ఉన్నది.

ఇట్లా ప్రతిభావంతంగా రచనలు చేసిన బీసీల గురించి సాహిత్య చరిత్రలో న్యాయంగా ఎక్కడా చోటు దక్కలేదు. మెదక్ జిల్లా సాహిత్య చరిత్ర రాసిన మల్యాల దేవిప్రసాద్ యాదవ్ దృష్టికి ఈ కవి రాలేదు. అట్లాగే అనంతర కాలంలో తెలంగాణ సాహిత్య అకాడెమీ ప్రచురించిన మెదక్ జిల్లా సాహిత్య చరిత్రలోనూ ఈ కవి లేదు. ఒక్క సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఈయన గురించి తన 'ముంగిలి'లో పేర్కొన్నాడు. అయితే సవివరమైన విశ్లేషణ, విమర్శ ఇంకా బాకీ ఉన్నది. ఏదైనా విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఈయనపై పరిశోధన చేయించినట్లయితే 19వ శతాబ్దపు తెలంగాణ సాహిత్యపు సొబగులు ఎట్లా ఉన్నాయి. భాషా వైశిష్ట్యత ఏంటిదనేది తెలియ వస్తుంది. అట్లాంటి పరిశోధనకు ఈ వ్యాసం దోహద పడుతుందని ఆశిస్తున్నాను.



డా. సంగిశెట్టి శ్రీనివాస్
9849220321

# కవిత్వ నదిని చూసినప్పుడు..



- పెరుగు రామకృష్ణ,
9849230443



కాలజలధిపై కవిత్వం ఒక నౌకలా వస్తూపోయే ఉషస్సుతో కలిసి మానవ చైతన్యానికి సంకేతమై నిలుస్తుంది. పవమాన పరిమళంతో సువర్ణ కాంతితో తెలియని అనుభవాన్నిస్తుంది. అరుణోదయం అనేది ఏ నియంత తలపైని మణి కాదు. కిరీటం అసలే కాదు. జీవితంలో దాగున్న రహస్యాల్ని, ఒదిగిన సముద్రంలా బింబించే ఆనంద రూపాల పాదముద్రలే ఈ కవిత్వం. ఆలోచన నుండి అనుభవానికి క్రమంగా మనస్సును చిందించే చిహ్నంలా నేలపై వరుసగా నీడలూ, పైన మండే సూర్యుడూ నీటితో భూమి జీవన స్పందనతో కొత్త లహరితో గతినిస్తున్న ఈ కవిత్వానికి సరికొత్త చిరునామాను, రూపును, చిరస్థాయైన స్థావరాన్ని ఏర్పరిచిన కవితా ప్రేమికులు, పరిపూర్ణ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ. కవిత్వం ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి, ఒక వర్ణానికి, ఒక వ్యవస్థకు మాత్రమే సంబంధించింది కాదని తెలియజేస్తూ ప్రయాణం చేసిన ఈ కవి భారతీయ కవి స్థాయి దాటి అంతర్జాతీయ కవి గా స్థిరపడ్డారు. కవిత్వం ఒక దేశానికి సంబంధించింది కాదని ప్రస్ఫుటంగా చాటిన కవి వీరు. వెన్నెల జలపాతంతో మొదలైన వీరి గ్రంథాలు నువ్వెళ్ళిపోయాక, ఫ్లెమింగో, ముంజలు, పూలమ్మిన వూరు, కాంతి దీపం, దూదిపింజెల వాన, వర్ణ లిపి వంటి అద్భుతమైన కవితాగ్రంథాలు ఒక్క తెలుగు భాషకే పరిమితం కాలేదు. ఆంగ్లం, హిందీ, తమిళం లాంటి భారతీయ భాషల్లో ఇంకా స్పానిష్, ఫ్రెంచ్, జపనీస్, చైనీస్, రష్యన్, అరబిక్ , అల్బేనియా, రొమేనియా లాంటి ప్రపంచ భాషల్లో అనువదింపబడి దేశ విదేశాల్లో పేరెన్నిక గన్నవిశ్వ కవులు డాక్టర్ పెరుగు రామకృష్ణ.

ఆకురాలీ, పువ్వు పూసీ జ్ఞాపకాల దిగంచలాల్లో కదిలే కాల పరిమితిలో చంద్రుడు మిగిల్చే కాంతులతో చుక్కలు మెరిసే ఊహలతో ఎదురవుతున్న వీరి కవిత్వం కేవలం ఊహాజనితం కాదు. ఏ కొండ వద్దో, ఏ కోనలోనో, ఏ గుహలోనో ఏ నదీతీర్థానో పగలూ, రాత్రీ జాడలు ప్రయాణంలో కనిపించేలా వాస్తవీయమైన మురిపిస్తాయి. ఈ కవి క్షణాలొక్కొక్కటీ మనసుల్లో వికసించి, ఒక పరిమళభరిత కాంతి దీపమై వెలిగి సువాసనలు వెదజల్లాయి. ఏ గది కిటికీ పక్కన పెరిగే పూలతీగలైనా సరే వీరి కలం నుండి శ్వేత సంతకాలు చేయాల్సిందే తప్పదు. నిముషాల యోగంతో వీరి ప్రతి కవితా కిరణం హృదయాల్ని వెలిగిస్తుంది. లిప్తపాటు జరిగే భావాల ఘర్షణలో కదిలే జ్ఞానం ఆసాంతం బతుకునే కదిలిస్తుంది. వీరి కవిత్వం ఒకప్పటివై కనుమరుగైపోవు. నిత్యం తడి సంతకాలు చేస్తూనే వుంటాయి. ఈ కవి ప్రతి వాక్యం తరతరాల జ్ఞాపకాలు, అనుభూతి స్మృతులు, చెక్కుచెదరని ధైర్యం, జలనిధిని చూసినప్పుడు కలిగే అనిర్వచనమైన లోతు కలగలిపిన ఒక అందమైన వర్ణనాతీతమైన భవిష్యత్తును పరిచయం చేస్తుంది. అందుకేనేమో 'పూలమ్మిన వూరు'' పాఠకులకు 2012లో పరిచయమైనా ఇప్పటి సంగతుల్ని నిలదీసి చూపుతుంది. మేఘాన్ని చూసినప్పుడు రేపటి పరిస్థితి ఎలాగైతే కనిపిస్తుందో భవిష్యత్ తాలూకు వాక్యాలు వీరి కలంలో ప్రతిఫలించాయి. ''మనిషి గెలవడానికి మందుపాతరలు, తుపాకీ గుళ్ళు కాదు..పిడికెడు ప్రేమను పీల్చు.. విశ్వమానవ సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తుంది'' వంటివి వీరి గ్రంథంలో చదువుతుంటే కవి రాబోయే కాలాన్ని తన కలం వాకిలి నుండి గమనిస్తాడనే విషయం విదితమవుతంది.

స్వేచ్ఛ దొరకని, సంకెళ్ళు వీడని జీవితాలలో వేల్లాడే నీడలు కవి పయనం సాగేకొద్దీ వెంట వెంట పొలిమేరలు సైతం దూరమవుతాయనడంలో అతిశయోక్తి లేదు. బండలు తొలిచీ, శిల్పాలను సృజించీ చివరకు రాతి లా పడివున్న మనిషి అడవుల్ని త్యజించి నాగరికత ఎలాగైతే పెంచుకుని మనసువైపు ఎప్పుడైతే నడకలు ప్రారంభించాడో అపుడే ఒక ప్రత్యేకమైన కవిత్వ పరిభాషను ఎన్నుకుని. దానికి వర్ణనాత్మకమైన శిల్పాన్ని, అభివ్యక్తీకరణను జోడిరచి చక్కని భావుకతను అందించగల నేర్పరి పెరుగు రామకృష్ణ. ''ఏ పరిష్వంగం నుండి విడివడిరదో,, నేనయితే ఖచ్చితంగా చెప్పలేను కానీ.. ముక్కలైన స్వప్నం ఒకట..ఓదార్పుకోసం ఎదురుచూస్తూ వుంది'' ఎంతటి సుందరమైన అభివ్యక్తి? పెరుగు రామకృష్ణ కవిత్వంలో ప్రేమ ఎంత వుంటుందో అంతకంటే ఎక్కువ వాస్తవాన్ని, విషాదాన్ని సైతం ద్విగుణీకృతం చేస్తుంది.

ఒక చెట్టును చూస్తే తరతరాల జ్ఞాపకాలు, ఒక ఇంటిని తలుచుకుంటే అనేకానేక అనుభూతి స్మృతులు, ఒక పరిచయమైన గిరిని చూస్తే చెక్కుచెదరని ధైర్యం, ప్రవహించే రఃరిని చూస్తే ఎనలేని ఉత్సాహం కలిగినట్లే ఈ సుకవి భావాల పరంపర నిత్యం వెన్నెల రెక్కలతో ఎగురుతున్న సూర్యుడిలా ప్రకాశిస్తూనే వుంటుంది. ప్రపంచం అనేకానేక సమాజాల్ని కలుపుకుంటూ పోతుంది. అదే సమాజంలో అక్కడక్కడా మినుకుమినుకుమనే తారకలా కవి తన అస్తిత్వాన్ని నిరూపించుకుంటాడు. శిల వద్ద నిలిచి, పొదల వద్ద ఆగి మునివేళ్ళపై నిల్చి తడుముకుంటూ తడుముకుంటూ పాయల్లా పరుగెత్తే ప్రవాహ పంక్తులు రామకృష్ణ కవితా ఖండికల్లో అనేకమున్నాయి. ''కవిత్వమంటే అరుపులు కావు అంటారు. కవిత్వమంటే కవ్వింపు కాదు అంటారు. కవిత్వమంటే వాస్తవాలతో కౌగిలింత..కవిత్వమంటే కన్నీటితో కరచాలనం..కవులు జ్ఞాపకాల పరాన్న జీవులు.. అనుభూతుల పర పోషకాలు. వీరితో ఎవరిని ఎవరు అంటు కడతారు?'' అంటూ నిలదీస్తారు. కవిత్వమంటే ఇది అని ఇంతకంటే సౌందర్యాన్ని చూపుతారు? ''కల్మషం లేని చిరునవ్వుల ప్రపంచంలోనికి నేను నిర్భయంగా ప్రవేశించినపుడల్లా గుండె దగ్గర వెచ్చని దీపం వెలిగినట్లుంటుంది'' అంటూ ఎలుగెత్తి చాటుతున్న ఈ కవి పద సామీప్యత, గాఢత, క్లుప్తత, తాత్వికత కలగలిపితే నిజానికి కవితా హద్దుల్ని మరింత విస్తృతం చేస్తాయి. మనిషికీ మనిసికీ మధ్య ఆదర్శం పాత్రలై వాటంతటవే ఎదురవుతాయి. ఒక మనిషి స్వచ్ఛమైన నవ్వుకోసం ఎదురుచూడటం సహజం. కానీ ఒక కవి ఓ మార్మిక నవ్వు కోసం ఎదురు చూస్తూనే వుంటాడనేది ఈ కవి తెలియజేస్తాడు.

డాక్టర్ పెరుగు రామకృష్ణ కలం తనవరకు ఆగిపోలేదు. అనేకమంది కవి కలాలను పోగేసి సంపాదకత్వం వహించింది. అనేకమంది కవుల ఆంతర్యాన్ని అవిష్కరించింది. అనేకానేక మంది కవుల్ని కవితా ప్రపంచానికి పరిచయం చేస్తూనే వుంది. కవి ఎక్కడున్నా వారి ఆంతర్గత భావాలు ఒక్కటే అని నినదించే ప్రయత్నం చేస్తోంది. ఇతర బాషలనుండి స్వభాషకు పరిచయం చేస్తుంది. మొత్తానికి సార్వజనీనం కోరుకుంటుంది. కవికి వుండాల్సిన గొప్ప లక్షణం అదే కదా?సముద్రమెంత చంచలమైనా ముందుకే గానీ వెనక్కు వెళ్ళదు. మలయమారుతాలు ఎంత బలంగా వీచినా సృజన చేసేటంతటి సున్నితత్వం ఎరుగదు. కానీ కవి పెరుగు రామకృష్ణ కవితా ప్రయాణం గ్రీష్మంలో ప్రవాహంలా, శిశిరంలో సంపూర్ణమైన వృక్షంలా మానవతను చాటి చెప్పే సమయంలా అందరినీ పలకరిస్తుంది. నిత్యం పలకరిస్తూనే వుంటుంది..

(మే 27 కవి పుట్టినరోజు-సాహితీ స్వర్ణోత్సవం సందర్భంగా)

- శైలజామిత్ర,
హైదరాబాద్

# దరఖాస్తు

దరఖాస్తులు స్వీకరిస్తున్నారని
తెలిసినపుడల్లా
ముందు ముందు ఉరికి వెనుకబడ్డ
గత కాలపు చేదు అనుభవం
గొంతులో దాచుకున్న పరమశివుడు

ఎట్లా హుషారుగా తయారవుతాడో
అణువంతయినా అసహనం ఆవహించని
మూడోకాలు కూడా ఒక అడుగు ముందే
ఉంటుంది
రైలు పొడవు క్యూ లో నిలబడు
ఓపిక టానిక్కు
ఏ మందుల దుకాణంలో కొనుక్కుంటాడో
వందలమంది ఉన్నా
తన పేరుబలం మీద నమ్మకం చావని



ఆత్మవిశ్వాసానికి ఆదర్శ గురువు

రేషన్ కార్డు ఆధార్ కార్డు
జీరాక్సులు తీయించి తీయించి
చిల్లులు పడ్డ జేబు
తాప తాపకు వల కన్ను కీస లొంచి
ఎగిరిపోయిన వంద నోటు

పాస్పోర్ట్ సైజు ఫోటో అంటూ
ఫోటోగ్రాఫర్ హుండిలో ధారపోసిన
దోసెడు నవ్వు
అఆలు దిద్దు పిల్లోడు బలపాలు భోంచేసినట్టు
పెన్నులు బుక్కిన కాగితాలకు లెక్కే లేదు

ఓట్లు అన్నప్పుడల్లా కురిసే హామీల వర్షం
ఆశలు చిగురించే నవవసంతం
ఎలక్షన్ వచ్చినప్పుడల్లా
వచ్చిపోయే వాగ్దానం
శిథిలమవుతున్న స్వప్నాల మరమ్మత్తు

ఎన్నికల ముందు చెప్పే మాట
బూజు పట్టిన కలల పుష్పాలంకరణ
ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి
అరిగిపోయిన పాదాలకు గుర్రపు నాడ

వాడు
ఎన్ని కలలుగన్నాడో
ప్రభుత్వం మారినప్పుడల్లా
పరుగు పందెం వీరుడిలా
పరుగెడుతూనే ఉంటాడు.

- గజ్జెల రామకృష్ణ,
8977412795




మే 25 వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ ఏసి హాల్ లో ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ 'కవి సంధి' కార్యక్రమం జరుగుతుంది. కేంద్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో తన సాహిత్య జీవన యాత్రను అన్నవరం దేవేందర్ వివరించి కవితా పఠనం చేస్తారు. అనంతరం ప్రశ్నలు సమాధానాల సెషన్ ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమి సభ్యులు ప్రసేన్ పర్యవేక్షిస్తారు.

- మృణాళిని

## రచనలకు ఆహ్వానం

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

## పుస్తక సమీక్షల కోసం...

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



**కరీంనగర్, మహా:**

హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న "హిందూ ఏక్తాయాత్ర " ఈనెల 22న జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని కొత్తపల్లి బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కొత్తపల్లి బిజెపి నాయకులు , కార్యకర్తలతో హిందూ ఏక్తా యాత్ర సన్నాక సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రప్రదమంగా కరీంనగర్లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటిత శక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగే యాత్ర కొనసాగుతుందని,రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి సమావేశంలో కొత్తపల్లి పట్టణ హరీష్, నాయకులు కంచె శేఖర్ శివకుమార్, పల్లె శ్రీనివాస్, పరశురాములు, రవి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, యువమోర్చా నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

## ముఖ్య అతిథులుగా హాజరైన సీఎం సలహాదారు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు



**హన్మకొండ మహా :** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ స్టేడియం లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు స్వర్గీయ నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "NAINI T10 LEAGUE SEASON 2, క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ శ్రీ డాక్టర్ రామచంద్ర నాయక్,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కూడ చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు 2015 లో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి జ్ఞాపకాలను తన మనసులో ఉంచుకుని,ప్రజలు కూడా విశాల్ అంటే ఎవరో తెలిసేలా వారి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూవారి ఆత్మకు శాంతి చేకూరేలా చేయడం చాలా గొప్ప విషయమన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి క్రీడా విశ్వవిద్యాలయం స్థాపించిన అన్ని క్రీడలను అభ్యసించేలా చూస్తున్నారని,గతపాలకుల పాలనలో కుంటుపడిన గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు.దేశంలోనీ గొప్ప క్రీడలన్నింటినీ కూడా,ప్రతి వారం,నెలలో ఏదో ఒక క్రీడా జరిగేలా చూస్తున్నామని అన్నారు.క్రికెట్ తో పాటుగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు కబడ్డీ,వాలి బాల్,బాస్కెట్ బాల్,టెన్నిస్ లాంటి అథ్లెటిక్ క్రీడాలను ఏర్పాటు చేసుకుని క్షేత్ర స్థాయిలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు భవిష్యత్ క్రీడలను మరింత అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు తీసుకుంటుందని తెలిపారు. నాయిని విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు నాయిని విశాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గద్దపాక హనుమాన్ గుడి వద్ద బోర్ వేయించిన బండి సంజయ్...

**కరీంనగర్, మహా:**



శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో గల హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం రోజున కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు. లోగోడ భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు , హనుమాన్ దీక్షపరులు గుడి వద్ద బోర్ వేయించాలని బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేసిన మేరకు ఆయన ఆదివారం రోజున దేవాలయం వద్ద బోరు వేయించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, హనుమాన్ దీక్ష పరులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, బూత్ అధ్యక్షులు రెడ్డి రమణారెడ్డి జంగా సతీష్, మాజీ వార్డ్ మెంబర్ రాచర్ల సుమన్ , గోపాల దిలీపు నందికొండ మల్లారెడ్డి, ఊకంటి భాస్కరాచారి ,హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్వోబీని ఇంకెన్నాళ్లు సాగదీస్తారు?

**అధికారులు, కాంట్రాక్టర్లు మారుతున్నారే తప్ప ఆర్వోబీ పూర్తికావడం లేదు**

10 ఏళ్లుగా సాగదీస్తుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతాం?

వెంటనే పూర్తి చేయకపోతే నేనే జేసీబీతో కూల్చివేయిస్తా

ఆలస్యమైనందుకు ప్రజలకు క్షమాపణ చెబుతా

కాంట్రాక్టర్, రైల్వే అధికారులపై కేంద్ర మంత్రి తీవ్ర ఆగ్రహం

జూన్ లోపు వన్ లైన్ ను పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ

తీగలగుట్ట ఆర్వోబీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



**కరీంనగర్, మహా:** జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు కరీంనగర్ రైల్వే స్టేషన్ పనుల పరిశీలన సందర్భంగా సంబంధిత రైల్వే అధికారులను పిలిపించుకున్నారు. సదరు కాంట్రాక్టర్ తో ఫోన్ మాట్లాడి పనుల జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ''ఏం తమాషా చేస్తున్నారా? 2015లో ఉప్పల్ ఆర్వోబీ మంజూరైతే ఇప్పటి వరకు పూర్తి చేయకుండా నానుస్తారా? ఏమనుకుంటున్నారు? ఇప్పటి 3 ఎంపీ ఎన్నికలైపోయినయ్. ముగ్గురు ఎంపీలు మారారు. 100 మంది అధికారులు మారిపోయారు. కాంట్రాక్టర్లు కూడా మారుతున్నారు. కానీ ఆర్వోబీ మాత్రం పూర్తి చేయడం లేదు?''అని అసహనం వ్యక్తం చేశారు. ''ఇప్పటి వరకు నాకు 3 సార్లు హామీ ఇచ్చి మాట తప్పారు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి. ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీకు పట్టవా? అసలేమనుకుంటున్నారు? ఏదైనా సమస్య ఉంటే ఎందుకు నా దృష్టికి తీసుకురావడం లేదు? మీ వల్ల ఆర్వోబీ ఎందుకు మంజూరు చేశామా? అనే భావన కలుగుతోంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పండి'' అని ప్రశ్నించారు. అందుకు కాంట్రాక్టర్, అధికారులు బదులిస్తూ... ''జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం''అని బదులిచ్చారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ ''ఇప్పటి వరకు 3 సార్లు నాకే మాట ఇచ్చి తప్పారు. ఇది మీకు చివరి వార్నింగ్. జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేయకపోతే నేనే అక్కడికి వస్తా. జేసీబీ తీసుకొచ్చి మొత్తం ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఆలస్యం జరిగినందుకు అక్కడికి ప్రజలకు క్షమాపణ కొరతా. మీలో ఒక్కరికి కూడా వదిలిపెట్టను. మాట తప్పు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతా. బిల్లులు మంజూరు చేయకుండా చేస్తా. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటా''అని అల్టిమేటం జారీ చేశారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు నత్తనడకన కొనసాగుతుండటంపైనా కేంద్ర మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను పిలిచి కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, విద్యుత్ స్థంభాల తరలింపు వల్లే జాప్యం జరుగుతోందన్న అధికారుల తీరుపైనా మంత్రి మండిపడ్డారు. ''నేను వచ్చి అడిగినప్పుడల్లా ఇదే సమస్య చెబుతున్నారు. సమస్య వస్తే మా దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదు? మేం వెంటనే పరిష్కరిస్తాం కదా? ఆరోజే చెప్పాను కదా? రాష్ట్ర ప్రభుత్వ అధికారులను పిలిచి మీ ముందే మాట్లాడినంచి కదా? ఇంకా పరిష్కారం కాకపోతే మళ్లీ నాకు ఎందుకు చెప్పలేదు?''అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్వోబీ నిర్మాణానికి మంజూరైన నిధులతోపాటు అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇకపై శరవేగంగా పనులు పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్వోబీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి ఈ అంశంపై మాట్లాడారు. ''ఉప్పల్ ఆర్వోబీ పనుల జాప్యంపై కాంట్రాక్టర్, అధికారులను మందలించాం. జూన్ నాటికి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ లైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించాం.''అని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి రైలు డైలీ సర్వీస్ సాధ్యాసాధ్యాలను రైల్వే శాఖ పరిశీలిస్తోందన్నారు. వాస్తవాలు తెలియకుండా ఇష్టమొచ్చినట్లుగా కొందరు విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## బండ్లగూడ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బండ్లగూడ గ్రామస్తులు

**బండ్లగూడ గ్రామంలో డ్రైనేజీ, మంచినీటి, రోడ్డు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని గ్రామస్తులు ధర్నా..**



**ఎల్బీనగర్,మహా:** నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడ గ్రామంలో డ్రైనేజీ, మంచినీటి, రోడ్లు సమస్యలు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని బండ్లగూడ గ్రామస్తులు ఆదివారం నిరసన వ్యక్తం చేసి నాగోలు బండ్లగూడ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బండ్లగూడ గ్రామంలో డ్రైనేజీ పైప్లాన్ కోసం రోడ్లు తవ్వి పూర్తిగా వదిలేశారని దీంతో గ్రామంలో నడలేని పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు. మంచినీరు సరిపడా రావడంలో లేదని అనేక సంవత్సరాల క్రితం వేసిన మంచినీటి పైప్ లైన్ ద్యారానే నీరు అందిస్తున్నారని. పెరిగిన జనాభా అనుకూలంగా నూతన మంచినీటి పైప్లాన్ వేసి మంచినీరు అందించాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని జలమండలి అధికారులకు ఫిర్యాదు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీలో మంచినీటిలో డ్రైనేజీ నీరు కలుస్తున్నాయని జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏ మాత్రం స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నీరు మంచినీటిలో కలవడంలో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్లో నడుస్తున్న బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలకు పాఠశాల కు కేటాంచిన స్థలంలో భవనం పూర్తి చేసి అక్కడ తరలించాలని డిమాండ్ చేశారు. బండ్లగూడ సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ గ్రామస్తులు ధన్ రాజ్. మెట్టు రవీందర్ గౌడ్, పంగ శ్యామ్ కుమార్, సత్యనారాయణగౌడ్, కందికంటి రాఘవేందర్, సహదేవ్ గౌడ్, భవనిశంకర్, రాము. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నపూనేని నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా గుండేటి నరేందర్ పై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదు అన్నారు.. బేషరతుగా గుండేటి నరేంద్ర కుమార్ ను విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు..రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఇదొక పన్నాగమని.. గతంలో కూడా బిఆర్ఎస్ కార్పొరేటర్ల ను ఈ విధంగానే భయభ్రాంతులకు గురిచేసి తూర్పు నియోజకవర్గం లో ఇలాంటి ఎస్సీ ఎస్టీ కేసులను సృష్టించి పెట్టినవి ఇంతకు ముందు కూడా చాలా ఉన్నాయని, వాటికి కూడా అధికారులు స్పందించి ప్రత్యేక విచారణ జరపాలని ఆయన కోరారు.

## మొగుల్స్ కాలనీలో అగ్నిప్రమాదం

ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాలు కాపాడిన వైనం





**రాజేంద్రనగర్, మహా:** మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలోని మొగుల్స్ కాలనీలోని మూడంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్నవాళ్లంతా టెర్రస్ పైన ఎక్కడంతో ప్రాణ నష్టం జరగలేదు. టెర్రస్ పైన ఎక్కిన వారందరినీ ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు సురక్షితంగా కాపాడగలిగారు. మంటలను అదుపులోకి ఫైర్ సిబ్బంది తేవడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## వాక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

జలదాన కేంద్రాన్ని ప్రారంభించిన బీజేపీ నేతలు




**వరంగల్, మహా;** వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో జలదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్, మాజీశాసన సభ్యులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి ఆరూరి రమేష్ , మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శ్రీ గజ్జెల్లీ శ్రీరాములు విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహాన్ని తీర్చడం కోసం డాక్టర్ వన్నాల వెంకటరమణ జల దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లని తాగునీరు అందించి. వందమందికి చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. వాక్ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా జిల్లాలో పలు సేవా కార్యక్రమలు నిర్వహిస్తూ, ప్రజల మన్నలను పొందుతూ సమాజ సేవలో ముందుకు సాగుతుందని వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ , మాదాసు రాజు, మార్టిన్ లుతార్, భైరి శ్యామ్, భైరి మురళి, గోక వెంకట్ , ఆడెపు వెంకటేష్ , సుజాత, తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**రాజేంద్రనగర్, మహా :** చార్మినార్ లోని గుల్జారాజ్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు రాజేంద్రనగర్ లోని గౌతమ్ నగర్ లో కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమైన విషయమన్నారు. ఫైర్ ఆక్సిడెంట్ ఏవిధంగా జరిగిందో అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# తూర్పులో కొనసాగుతున్న అక్రమ కేసులు..!

## కార్పొరేటర్ అక్రమ అరెస్టుపై మండిపడ్డ పద్మశాలీ నేతలు




**వరంగల్ మహా;** రెండు రోజుల క్రిందట 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ను వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఓ కాంగ్రెస్ మహిళ నాయకురాలు మర్యాదపూర్వకంగా కలిసి ఇక ఆ వర్గంతో ఉండలేనని సొంత పార్టీలోనే నన్ను చిన్నచూపు చూస్తున్నారని ఆమె గోడును వెలబుచ్చుకున్నారు. దీని ఆసరాగా తీసుకొని ఆదివారం అత్యాచార యత్నం అంటూ పోలీసులు కేసు నమోదు చేసిన వైనం. ఇదంతా ఓ మాజీ ప్రజా ప్రతినిధి నేతృత్వంలో పక్కా ప్లాన్ ప్రకారమే చేశారంటూ వరంగల్ తూర్పులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దీనిని పార్టీలకతీతంగా బీజేపీ, బిఆర్ఎస్, పద్మశాలి నేతలు, సొంత పార్టీ కాంగ్రెస్ నాయకులు కూడా ఈ అక్రమ కేసును ఖండించారు. స్వపక్షం ప్రతిపక్షం అనే తేడా లేకుండా అధికార దుర్వినియోగానికి నిలువెత్తు నిదర్శనం అంటూ మండిపడ్డారు. గత కొన్ని నెలలుగా వరంగల్ తూర్పులో కొనసాగుతున్న వర్గపోరుకు సజీవ సాక్ష్యంగా కార్పొరేటర్ అరెస్టు నిలిచిపోయింది. కవ్వింపు చర్యలకు అధికార, ప్రజాప్రతినిధులు పాల్పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తూ వర్గపోరుకు ఆజ్యం పోస్తున్న మంత్రి వర్గ అనుచరగణం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరంగల్ తూర్పు లో ఎన్నడూ లేని విధంగా పోలీసులు తమ బాధ్యతలను మరిచి కొంతమందికి అండగా నిలుస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు.

**అభద్రత భావంలో తూర్పు సీనియర్ కాంగ్రెస్ నేతలు**

కార్పొరేటర్ గుండేటి నరేందర్ కు మద్దతుగా, పార్టీలకు అతీతంగా పద్మశాలి కుల సంఘాల నేతలు అండగా నిలిచారు. కక్ష పూరితంగా కావాలనే కుట్రపన్నిన తీరు బాధాకరమని అన్నారు. కార్పొరేటర్ ను వెంటనే విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మూర్తి, గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, బైరి శ్యామ్ సుందర్, కూచన క్రాంతి.. గుండు కామేశ్వర్, ఆడెపు వెంకటేష్, సామంతుల నిరంజన్, వెంకన్న, కొంతమ్ సంగీత్, కోమాకుల నాగరాజు, సత్యం, శ్రీధర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో అర్చకునిపై దాడి



**వరంగల్ మహా;** వరంగల్ నగరందేశాయి పేట్ లోని లక్ష్మీ మెగా టౌన్ షిప్ వద్ద ఉన్న శ్రీ సాయిబాబా దేవాలయ అర్చకుడు అయిన సోమేశ్ శర్మ పై ఉదయం గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాన్ని అడ్డగోలుగా నడుపుతూ ఎందుకు ఇలా నడుపుతున్నారని అర్చకులు ప్రశ్నించగా వాహనం దిగి దుర్భషలాడుతూ అర్చకుని పై దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనను గమనించిన స్థానికులు యువకులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించడంతో పాటు ఇంతెజార్గంజ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ విషయం పై యావత్తు హిందూ సమాజం స్పందించి పురోహితుల పైన జరిగే దాడులను ఖండించి వారికి అండగా ఉండాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దళిత ఎమ్మెల్యేగా ఉండడమే పాపమా..!!

## ఎమ్మెల్యే మందుల సామేల్ పై ఏందికింత చిన్న చూపు

20 ఏళ్లగా ఎన్నో రాజకీయ పార్టీలకు ఓట్లు వేశం..

పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు..

ప్లెక్సీ, ప్రోటోకాల్ వివాదం పై ఎమ్మెల్యే మందులా వర్గీయులు ప్రెస్ మీట్..



**తుంగతుర్తి,మే 18 మహా:** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామేల్ అభివృద్ధి చేస్తుంటే దళిత ఎమ్మెల్యే పై ఒకే పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే పై పార్టీ ప్రతిష్టను భగ్నం చేసే విధంగా జాజిరెడ్డిగూడెం మండల నాయకులు కొందరు వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగారం మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్, మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి పి ఎస్ సి చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని అర్వపెల్లి మినీ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే ఉండడంతో అగ్రవర్ణాలకు చెందిన వారు ఎమ్మెల్యేని అవమానపరుస్తున్నారని శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్లెక్సీ పై ఎమ్మెల్యే ఫోటో చిన్నగా వేసి అవమానపరిచారని దాని కోసమే గొడవకు దారి తీసిందని వారన్నారు గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో అనేక రకాలుగా నాయకులు పాలన చేసిన కూడా.. దళిత బిడ్డను ఇప్పుడు అవమాన పరుస్తున్నారని వారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 13 వేల కోట్ల అభివృద్ధి చేస్తూ నియోజకవర్గంలోని కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ ప్రజలకు అందుబాటు లో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని, ఈర్షతో జాజిరెడ్డిగూడెం మండల సీనియర్ నాయకులు ఎమ్మెల్యేని అవమాన పరుస్తూ అగౌరవపరుస్తూ గొడవలకు దారి తీస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడారు. ఇప్పటికైనా దళిత బిడ్డపై అసభ్య పదజాలంతో దూషిస్తే నియోజకవర్గ దళిత బిడ్డలు అందరం కలిసి వెంటపడి తరుముతామని వారు హెచ్చరించారు. ఏమైన సమస్య ఉంటే ఎమ్మెల్యే మందుల సామెల్ దగ్గరకు వచ్చి నిలదీసే బాధ్యత ఉంటుందని, అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధితో పాటు స్థానిక సమస్యలు తీర్చుకుంటూ.. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కలిసి పోవడానికి రావాలని వారన్నారు గుడిపల్లి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటికే మండలంలో చాలా అభివృద్ధి పనులు చేశారని గత పాలకులు వద్ద మోచేతి నీరు తాగి ఓర్వలేక ఎమ్మెల్యే పై దాడికి దిగి అవమాన పరుస్తున్నారని ఇలాంటివి చేస్తే ఊరుకునేది లేదని వెంటబడి తరుగుతామని కాంగ్రెస్ కార్యకర్తలు హెచ్చరించారు. ఏమైనాప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సీనియర్ నాయకులు అందరూ పోరాడుతుంటే మేమే అనుసరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి సుంకరి జనార్ధన్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి కడియం పరమేశ్వర్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మయ్య మండల కోఆర్డినేటర్ జీడీ వీరస్వామి దాసరి సోమయ్య రవీందర్ నాయక్ దాసరి శీను ఇటుకల చిరంజీవి మార్కెట్ డైరెక్టర్లు బైరబోయిన సైదులు తాటిపాముల జలంధర్ భైరబోయిన మహారాజు ఎడ్ల సైదులు పూర్ణ చంద్రారెడ్డి థర్డ్ వైస్ శ్రీధర్ నాగరాజు దర్శనపు కృష్ణ మూర్తి బద్దం యాదగిరి మాదగాని విక్రమ్ సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రేషన్ దుకాణాల డీలర్ల పరీక్ష..!!

## 31 మంది అభ్యర్థులు గైర్హాజరు.. పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ,మే 18 మహా :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీ ఉన్న 30 ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు గాను ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష ఉదయం ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్పర్యవేక్షణలో పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లు నడుమ నిర్వహించారు. 30 దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 305 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 31 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరగనుండగా సమయానికి అరగంట,10 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ప్రతి అభ్యర్థికి తనిఖీ చేసి పరీక్ష కేంద్రం గదిలోకి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల మొబైల్ భద్రపరిచేందుకు మరో సెంటర్ ఏర్పాటు చేశారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్ష రాసే అవకాశం కల్పించారు, అభ్యర్థులు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, మాడుగుల పల్లి తహసిల్దార్ సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజనీకాంత్, ఎండీ జావేద్, సీనియర్ అసిస్టెంట్ ఎండీ.మతిన్ ఆర్ఐలు టీ రామకృష్ణ, సత్యనారాయణ, వన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలు అందించాలి..!

## డాక్టర్లు డ్యూటీ టైమింగ్స్ పాటించాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ మే 18 మహా:** మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రైవేటుకు దీటుగా వైద్యం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డాక్టర్లను ఆదేశించారు. ఆదివారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో డాక్టర్లతో సమావేశమయ్యారు. ముందుగా ఆస్పత్రిలో వార్డుల్లో పర్యటించి వైద్యం అందుతున్న తీరును పేషంట్లతో చర్చించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రైస్ మిల్లులు, ఇతర వ్యాపార సముదాయాలు ఉన్న నేపథ్యంలో కార్మికులు, మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ అధికంగా ప్రభుత్వ వైద్య సేవలపైనే ఆధారపడతాయని... డాక్టర్లు డ్యూటీ టైమింగ్స్ పాటిస్తూ వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఇప్పటికే డెలివరీలు, సర్జరీ విషయంలో ముందున్నటువంటి ఏరియా ఆస్పత్రి ఇదే తరహా వైద్యం తీరును కొనసాగించాలన్నారు. హాస్పిటల్ లో గుర్తించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ సమరద్ ఉన్నారు.



# మద్యం ధరల పెంపుపై హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్, మహా :** బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా? మద్యం అమ్మకాలు పెంచి ఖజానా నింపుకుంటారా? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఎక్సైజ్ ఆదాయంలో తెలంగాణ రైసింగ్.. ఇదేనా మీరు చెప్పిన మార్పు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు. పాలన గాలికి వదిలి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా ఎక్సర్ సైజ్ చేస్తున్న డిపార్ట్‌మెంట్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ ఒక్కటే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యంపై రాద్దాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచి, పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నది. ఒకవైపు మద్యం ధరలు పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వం అంతర్యం స్పష్టమవుతున్నది. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపు అని హరీశ్‌రావు విరుచుకుపడ్డారు.

# పుష్ప సినిమా రేంజ్ లో అక్రమ ఆవు దూడల తరలింపు...!!

## డీసీఎంపైన అరటి ఆకుల లోడు.. క్రింద ఆవు దూడలు

డీసీఎం,బోలేరో వాహనాలు సీజ చేసిన చౌటుప్పల్ పోలీసులు



**చౌటుప్పల్,మే 18 మహా:** అక్రమంగా డీసీఎం,బోలేరో వాహనాల్లో తరలిస్తున్న 29 ఆవులను.. చౌటుప్పల్ రూలర్ పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆదివారం చౌటుప్పల్ పోలిసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపిస్తూ అరటి ఆకుల లోడుతో అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎం బులోరో, ను చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పిఠాపురం సంత నుండి హైదరాబాద్ కి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పశువుల అక్కమ రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.. పట్టుబడ్డ గోవులను గోశాలకు అప్పగించినట్టు చెప్పారు...

# ఇండస్ట్రియల్ వాసులకు తాగునీటి, రోడ్డు సౌకర్యాలు కల్పించాలి...!

## సీపీఐ జిల్లా నేత బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ,మే 18మహా :** మిర్యాలగూడ మండలం ఇండస్ట్రియల్ ఏరియాలో కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వెంకటాద్రిపాలెం జంకుతండ తండా ఇండస్ట్రియల్ ఏరియా సిపిఐ గ్రామ శాఖ మహాసభ అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగిన మహాసభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనరన్నారు ఇండస్ట్రియల్ వాసులు ప్రతిరోజు పట్టణాలకు పోయి కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారనీ రెండు నెలల నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఒక్కొక్క ఇంటికి 500 నుండి వెయ్యి రూపాయలు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా ఒకటి రెండు బిందెలు వస్తున్నాయి తప్ప ఎక్కువ నీళ్లు రావట్లేదన్నారు. రెక్క ఆడితేనే డొక్కాడే పరిస్థితుల్లో ఉన్న ఇండస్ట్రియల్ వాసులు వందలు వేల రూపాయలు వెచ్చించి నీళ్ళు కొనాలంటే చేసిన కష్టం నీళ్లు కొనడానికే సరిపోతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామపంచాయతీ యుద్ధ ప్రాతిపదికపైన ట్యాంకర్ల ద్వారా ఇండస్ట్రియల్ వాసులకు నీళ్లు సప్లై చేయాలని, సీసీ రోడ్ల ఇరువైపులా మట్టి పోయలేదు దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు అదేవిధంగా డ్రైనేజ్ వ్యవస్థ లేక వర్షము వచ్చినప్పుడు ఆ నీళ్లు ఎటు పోవాలని తెలియని పరిస్థితి ఉందన్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటూ ఇక్కడున్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుడిసేవాసుల సమస్యలు వెంటనే తీర్చాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటం చేస్తామని వారన్నారు. మహాసభలో మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, రాంపంగు బిక్షం, స్వామి, మహిళా సమాఖ్య నాయకులు కోటమ్మ, లీలమ్మ సైదమ్మ, వెంకటయ్య, విజయ్, లక్ష్మమ్మ, మస్తాన్, వంతుకుడి సంధ్య, షేక్ రజియా బేగం, సంపంగి పద్మ, రాశుల తులసి, నాగు, తరికాసిం, చింటూ, ఆలేటి బిక్షమమ్మ పాల్గొన్నారు



# బీఎస్పీ చీఫ్ మాయావతి కీలక నిర్ణయం

## మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ కు కీలక బాధ్యతలు

**మహా :** బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌కు మరోసారి కీలక బాధ్యతలు కట్టబెట్టారు. పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా ఆకాశ్ ఆనంద్‌ను నియమిస్తూ మాయావతి నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ లోధిరోడ్‌లోని బీఎస్పీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. బీఎస్పీ కీలక నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక యూపీకి చెందిన అన్ని జిల్లాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో పాటు జాతీయ కోఆర్డినేటర్లు, జనరల్ సెక్రటరీలు, రాష్ట్రాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆకాష్ ఆనంద్‌కు పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా మాయావతి బాధ్యతలు అప్పగించారు. ఈసారి పార్టీని, పార్టీ ఉద్యమాన్ని అత్యంత జాగరూకతతో, నిబద్ధతతో ఆయన ముందుకు తీసుకువెళ్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇక దేశంలోని ప్రధాన సమస్యలతో పాటు సంస్థాగత అంశాలపై చర్చించారు. నేషనల్ కోఆర్డినేటర్స్‌గా రామ్ జీ గౌతమ్, రణధీర్ బెనివాల్, రాజారామ్‌ను మాయావతి నియమించారు.

# మండల మహిళా సమైక్య అటెండర్స్‌కు వేతనాలు పెంచాలి...!!

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



**మిర్యాలగూడ,మే 18 మహా :** మండల మహిళా సమైక్య లో అటెండర్స్ గా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం 18వేలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల మహిళా సమైక్య అటెండర్స్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు పులకరం నారాయణ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల మహిళ సమైక్య లు ఏర్పడిన నాటి నుండి 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనేక రకాల పనులు చేస్తున్నారు. జిల్లాలో అటెండర్స్ కి 2వేలు నుండి 6వేలు వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఈ వేతనాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న వీరికి గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, యూనిఫాం క్యాజువల్ సెలవులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే వీరి వేతనాలు పెంచే విధంగా ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల అటెండర్స్ అందరూ పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కూరెళ్ల యాదగిరి, జిల్లా నాయకులు ఉల్లెందుల సైదులు, గుండు సైదమ్మ, బి. మణమ్మ, పి. మణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

## ఇందిర సౌర గిరి జల వికాసం ప్రారంభం

**మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. “ఇందిర సౌర గిరి జల వికాసం” పథకాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రూ. 12,600 కోట్ల బడ్జెట్ తో “ఇందిర సౌర గిరి జల వికాసం” పథకం ప్రారంభిస్తుండగా, ఒక్కో యూనిట్ కు రూ. 6 లక్షల చొప్పున వంద శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించనుంది. పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్లను సీఎం పంపిణీ చేయనున్నారు. అనంతరం సీతారామాంజనేయ ఆలయాన్ని దర్శించుకుని బహిరంగ సభకు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం స్వగ్రామం కొండారెడ్డిపల్లెకు ముఖ్యమంత్రి వెళ్ళనున్నారు. కొండారెడ్డిపల్లెలో ఆంజనేయ స్వామి ఆలయంలో సీఎం ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు.



# క్రీడాకారులను ప్రోత్సహించాలి..!!

## ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, మే 18 మహా :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బిఎల్ఆర్ బ్రదర్స్ సారథ్యంలో ఎన్వీఆర్ యూత్ చే నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఉచిత వాలీబాల్ కోచింగ్ పొందుతున్న క్రీడాకారులకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ టీ షర్ట్స్ ఆదివారం అందజేశారు. కోచింగ్ లో పాల్గొన్న పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ ఇలాంటి ఉచిత క్యాంపుల ద్వారా ముందుకు వస్తున్న ఎన్వీఆర్ యూత్ సభ్యులకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# డ్రైనేజ్ కాలువల పూడిక పేరిట లక్షలు దోచిండ్రు..!

## ప్రజలకు దుర్వాసన ను కానుక ఇచ్చిండ్రు.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి...

**మిర్యాలగూడ,మే 18 మహా:** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ పేట, ముత్తిరెడ్డి కుంట, బంగారుగడ్డ, సుందర్ నగర్ మీదుగా... చెరువు వరకు విస్తరించిన డ్రైనేజీ కాలువల పూడిక పేరిట గడచిన 15 ఏళ్లుగా మున్సిపల్ నిధుల నుంచి లక్షలు దోచేసిండ్రని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం డ్రైనేజీ కాలువలను మున్సిపల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రైనేజీ కాలువల్లో మొక్కుబడిగా పూడిక తీసి... లక్షల్లో బిల్లులు డ్రా చేసి ప్రజలకు దుర్వాసనను కానుకగా ఇచ్చారని మండిపడ్డారు. ఈ 15 ఏళ్లకాలంలో ఎన్ని పర్యాయాలు పూడిక తీశారు, ఎంతెంత బిల్లులు డ్రా చేశారన్న విషయమై రానున్న రోజుల్లో ప్రజల ముందు పెడతామని చెప్పారు. మున్సిపల్ అధికారులు డ్రైనేజీ కాలువలను క్లీన్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, రవి నాయక్, సుందర్ నగర్ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్లా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మధురెడ్డి నర్సిరెడ్డి, జానకి రామ్ రెడ్డి, అశోక్, నాగునాయక్ తదితరులున్నారు.



# హైటెక్ హోమ్

## ఇంటికొచ్చే చందమామ, పైకెగసే నీటిబొట్లు

ఇంటి అందాన్ని పెంచడంలో ఎప్పుడూ ముందుండే అలంకరణ వస్తువులు.. ఎప్పుడో అప్‌డేట్ అయ్యాయి. ఇప్పుడు మీరు కూడా ఈ టెక్ డెకర్ ఐటమ్స్ ఉపయోగించి మీ ఇంటిని హైటెక్ హోమ్‌గా మార్చేయండి.

**క్యూట్ చార్జర్**

రంగురంగుల వెలుగులతో ప్రకాశించే ఈ ల్యాంప్, ఒట్టి లైట్ మాత్రమే కాదు, ఇదొక వైరలెస్ చార్జర్, బ్లూటూత్ స్పీకర్, స్లీప్ ల్యాంప్, సన్‌రైజ్ అలారం.. ఇలా మరెన్నో చెప్పుకోవచ్చు. బ్యాటరీతో పనిచేసే ఈ డివైజ్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే సుమారు రెండు నుంచి మూడు గంటల వరకు నిర్విరామంగా మ్యూజిక్ ప్లే చేస్తుంది. అలాగే, రంగురంగుల లైట్లతో పార్టీ థీమ్ మూడ్‌లోకి కూడా తీసుకురాగలదు. ఇందులోని ఫాస్ట్ చార్జింగ్ ఫీచర్ ఉపయోగించి క్షణాల్లో ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను చార్జ్ చేసుకోవచ్చు. ధర రూ. 849.

**ఇంటికొచ్చే చందమామ**

ఇంట్లో ఊహల లోకం కావాలనుకుంటున్నారా? అయితే, ఒక్కసారి నిద్రపోయే ముందు ఈ త్రీడీ మూన్ ల్యాంప్‌ను ఆన్ చేయండి. వెంటనే గోడలపై వెలుగుల పూలు, సీలింగ్‌పై తారల మెరుపులతో గదంతా ఒక ఫెయిరీ టేల్ సినిమా మూడ్‌లోకి మారిపోతుంది. ఏ టూల్స్ అవసరం లేకుండా 'ప్లగ్ అండ్ ప్లే' మోడ్‌లో ఇది పనిచేస్తుంది. పిల్లలకు ఎంతో బాగా నచ్చే దీని ధర రూ. 499. ఆన్‌లైన్‌లో మరెన్నో ఇలాంటి త్రీడీ ల్యాంప్స్ ఉన్నాయి. అభిరుచిని బట్టి కొనుగోలు చేయవచ్చు.

**ఫొటోలు మార్చే ఫ్రేమ్స్**


ఇదివరకు గోడకు వేలాడదీసే ఫ్రేమ్‌లో ఏదో ఒక ఫొటో మాత్రమే ఉండేది. రకరకాల ఫొటోలను ఒకేసారి చూపిస్తుంది 'స్మార్ట్ డిజిటల్ ఫొటో ఫ్రేమ్'. ఫొటోను ప్రింట్ తీయటం, వాటిని ఫ్రేమ్స్‌లో అతికించడం ఇలాంటి పనులేం చేయనక్కర్లేదు. ఇది మీ ఇంట్లో ఉంటే. త్రీడీ డిస్‌ప్లే, కలర్ కేలిబ్రేట్‌తో రూపొందించిన ఈ ఫ్రేమ్, ఫొటోలను అత్యంత సహజంగా కనిపించేలా చేస్తుంది. దీనిని మొబైల్‌కు కనెక్ట్ చేసుకొని వాడుకోవచ్చు. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫొటోలను మార్చుకోవచ్చు. ఫ్రేమ్‌కు తగ్గట్లు ఫొటోలను ఇదే ఆటోమేటిక్‌గా క్రాప్ చేసి, బ్రైట్‌నెస్‌ను అడ్జస్ట్ కూడా చేస్తుంది. ధర రూ. 12,595.

**పైకెగసే నీటిబొట్లు**

పైకి విసిరిన ప్రతిదీ కింద పడాల్సిందే! కానీ, ఇక్కడ మాత్రం నీటి బొట్లు పైకి ఎగురుతూ అందరినీ ఆశ్చర్యంలో ముంచేస్తాయి. చూడటానికి డెకర్ ఐటమ్‌లా కనిపించే ఈ 'స్మూత్ సెయిలింగ్ యాంటీగ్రావిటీ లైట్'లో ఎన్నో అబ్బురపరచే ఫీచర్స్ ఉన్నాయి. దీనిని నైట్ లైట్, టేబుల్ క్లాక్‌లాగే కాదు, అంతకు మించి దీని పనితనం ఉంటుంది. ఇది ఇందులో నింపిన నీటిని ఉపయోగించి, చల్లని గాలిని అందిస్తూ ఒక మినీ కూలర్‌లాగా కూడా పనిచేస్తుంది. లివింగ్ రూమ్, బెడ్‌రూమ్, వర్క్‌డెస్క్‌లకు ఇది ఒక చక్కటి డెకర్ ఐటమ్. ధర రూ. 1,899.

# ప్రపంచంలోనే తొలి AI హాస్పిటల్: డాక్టర్లు, నర్సులు అంతా రోబోలే..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రాజ్యమేలుతోంది. దాదాపు అన్ని రంగాల్లో కృత్రిమ మేధ హవా కొనసాగుతోంది. ఇప్పటికే చాలా రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఏఐ.. వైద్య రంగంలో కూడా అద్భుతాలు సృష్టిస్తోంది. ఆధునిక వైద్య శాస్త్రాన్ని పునర్నిర్వచించగల చర్యలో భాగంగా.. చైనా ప్రపంచంలోనే మొట్టమొదటి పూర్తి AI ఆధారిత ఆసుపత్రి (ఏజెంట్ హాస్పిటల్)ని ప్రారంభించింది. సింఘువా యూనివర్సిటీ పరిశోధకులు ఏఐ బేస్డ్ "ఏజెంట్ హాస్పిటల్"ను సృష్టించారు. ఇక్కడ ఉన్న డాక్టర్లు, నర్సులు అన్నీ కూడా రోబోలే. ఇక్కడ ఏఐ డాక్టర్లు.. ఉబ్బసం, గొంతునొప్పి వంటి సుమారు 30 రకాల జబ్బులకు చికిత్స అందిస్తాయి. ఈ వినూత్న ప్రయత్నం వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఏజెంట్ హాస్పిటల్ రీసర్చ్ టీమ్ లీడర్ 'లియు యాంగ్' మాట్లాడుతూ.. ఏఐ డాక్టర్లు రోగులకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా.. వైద్య విద్యార్థులకు మెరుగైన శిక్షణను అందించడానికి కూడా ఉపయోగపడతాయని అన్నారు. ఎందుకంటే.. ఈ ఏఐ ఏజెంట్లు యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్ (USMLE)లో 93.06 శాతం స్కోర్ సాధించాయని పేర్కొన్నారు. కొన్ని వారాలలోనే.. సంవత్సరాల క్లినిక్ అనుభవాన్ని పొందగల ఏఐ డాక్టర్లు రోగ నిర్ధారణలో కూడా ప్రావీణ్యం పొంది ఉన్నాయని అన్నారు. ఏఐ వైద్య సిబ్బంది.. లైసెన్సింగ్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించగలిగితే.. శస్త్రచికిత్సలు సైతం చేయగలవు. ఏజెంట్ హాస్పిటల్‌లో 14 మంది ఏఐ డాక్టర్లు, నలుగురు ఏఐ నర్సులతో కూడిన సిబ్బంది ఉన్నారు. వీరందరూ.. రోజుకు 3000 మంది రోగులతో.. పరస్పర చర్య చేయగలరని లియు యాంగ్ అన్నారు.టెక్నాలజీ అభివృద్ధి చెందటం.. వైద్య రంగంలో ఏఐ డాక్టర్లు పుట్టుకురావడం బాగానే ఉంది. ఇవన్నీ యంత్రాలు కాబట్టి.. ఇవి భావోద్వేగాలకు అతీతం. కాబట్టి ఏదైనా చిన్న పొరపాటు జరిగినా.. రోగుల ప్రాణాలు పోయే అవకాశం ఉంది. కాబట్టి వైద్య రంగంలో



సహాయకులుగా, వైద్య విద్యార్థులు బోధించడానికి ఏఐ సిబ్బంది ఉపయోగపడినప్పటికీ, ఆపరేషన్స్ చేయడం వంటివి ఏ మాత్రం సమంజసం?.. అనేది ఆలోచించాలి.


# సంపన్న నటుడు..

## టామ్ క్రూజ్ నెట్‌వర్త్ ఎంతో తెలుసా?

చెప్పులు లేకుండా సైకిల్ తొక్కడం, హెలికాప్టర్లలో నుంచి కిందికి దూకడం, బుర్జ్ ఖలీఫా ఎక్కడం, మోటార్ సైకిల్‌తో కొండపై నుంచి దూకడం వంటి స్టంట్స్ చేస్తూ.. ఎంతోమంది ప్రేక్షలకుల మనసు కొల్లగొట్టిన హాలీవుడ్ స్టార్ 'టామ్ క్రూజ్' ప్రపంచంలోనే అత్యధిక పారితోషికం పొందే వారిలో ఒకరు. ఇంతకీ ఈయన నెట్ వర్త్ ఎంత అనే విషయాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం. ఆరు పదుల వయసు దాటినా.. తన నటనతో దూసుకెళ్తున్న టామ్ క్రూజ్.. 'మిషన్: ఇంపాజిబుల్ ది ఫైనల్ రికనింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తోంది. 2025లో విడుదలైన హాలీవుడ్ సినిమాల్లో మొదటి రోజే ఎక్కువ వసూళ్లు చేసిన సినిమాల్లో ఇదే మొదటిస్థానంలో నిలిచింది.

**టామ్ క్రూజ్ నికర విలువ**

అత్యంత సంపన్న నటులలో ఒకరిగా నిలిచిన టామ్ క్రూజ్ నికర విలువ.. పరేడ్ మ్యాగజైన్ ప్రకారం సుమారు 600 మిలియన్ డాలర్లు (రూ. 51.36 కోట్ల కంటే ఎక్కువ). సినిమాల్లో నటించడం ద్వారా మాత్రమే కాకుండా.. ఈయన బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా కూడా సంపాదిస్తున్నారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల



ద్వారా టామ్ క్రూజ్ సుమారు 100 మిలియన్ డాలర్లు సంపాదించినట్లు ది మ్యూజిక్ ఎసెన్షియల్స్ తెలిపింది. అంతే కాకుండా ఈయనకు సొంత నిర్మాణ సంస్థ కూడా ఉంది. రికార్డింగ్ స్టూడియోలో 30 శాతం వాటాను కలిగి ఉన్నారు. సైంటాలజీ సంబంధిత వెంచర్లలో కూడా పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియో విషయానికి వస్తే.. టామ్ క్రూజ్ బెవర్లీ హిల్స్‌లో నివాసాన్ని 2007లో కొనుగోలు చేశారు. ఆ తరువాత 2021లో తన 10,000 చదరపు అడుగుల కొలరాడో భవనాన్ని 40 మిలియన్ డాలర్లకు విక్రయించారు. 2015లో క్రూజ్ లండన్ సమీపంలోని 14 ఎకరాల ఎస్టేట్‌ను 7.3 మిలియన్ డాలర్లకు విక్రయించి.. హాలీవుడ్ కాంపౌండ్‌లోని నివాసాన్ని 12 మిలియన్ల రెసిడెన్సీ కొనుగోలు చేశారు.

# EPFOలో ఐదు కీలక మార్పులు

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది.. తన చందాదారుల కోసం కొన్ని కీలక మార్పులు చేసింది. ఇవన్నీ ఉద్యోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రాబోయే రోజుల్లో మరిన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. ఈ కథనంలో ఈపీఎఫ్ఓలో 2025లో జరిగిన ఐదు కీలక మార్పుల గురించి వివరంగా తెలుసుకుందాం.

**ప్రొఫైల్ అప్‌డేట్**

ఈ ఏడాది ఈపీఎఫ్ఓలో జరిగిన ప్రధానమైన మార్పులలో ప్రొఫైల్ అప్‌డేట్ ఒకటి. ఈ అప్డేట్ ద్వారా.. ప్రొఫైల్ అప్డేట్ చాలా సులభతరమైపోయింది. మీ యూఏఎన్ నెంబర్.. ఆధార్‌తో లింక్ అయి ఉంటే.. మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్, లింగం, నేషనాలిటీ, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగం ప్రారంభించిన తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రాలతో అవసరం లేకుండానే అప్డేట్ చేసుకోవచ్చు.

**పీఎఫ్ బదిలీ**

గతంలో, ఉద్యోగాలు మారినప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం.. చాలా సుదీర్ఘమైన ప్రక్రియగా ఉండేది. ఇప్పుడిది.. చాలా సులభమైపోయింది. పీఎఫ్ బదిలీకి పాత లేదా కొత్త యజమాని ఆమోదం అవసరం లేదు. దీంతో పీఎఫ్ డబ్బు కొత్త ఖాతాకు వేగంగా.. సులభంగా బదిలీ అవుతుంది.జనవరి 16, 2025 నుంచి వర్తించే కొత్త నిబంధనల ప్రకారం.. ఈపీఎఫ్ఓ జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియ డిజిటల్‌గా మారింది. మీ యూఏఎన్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే.. జాయింట్ డిక్లరేషన్‌ను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయవచ్చు.

**పెన్షన్ పేమెంట్స్**

ఈపీఎఫ్ఓ జనవరి 1, 2025 నుంచి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ (CPPS)ను ప్రారంభించింది. దీని కింద ఇప్పుడు పెన్షన్ 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపడం జరుగుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌లను ఒక ప్రాంతీయ కార్యాలయం నుంచి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చింది. దీని వల్ల పెన్షన్ చెల్లింపు ఆలస్యం అయ్యేది. ఇప్పుడు ఈ విధానం పూర్తిగా రద్దు అయింది.అధిక జీతంతో పెన్షన్ పొందాలనుకునే ఉద్యోగుల కోసం.. ఈపీఎఫ్ఓ ఇప్పుడు మొత్తం ప్రక్రియను సులభతరం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే విధమైన పద్ధతిని అవలంబించనున్నారు. ఒక ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, దానిపై పెన్షన్ కోరుకుంటే ఈ విధానం ఉపయోగపడుతుంది.

## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL

# మరోసారి గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 100 మంది మృతి

**జెరూసలేం:** గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ ఆర్మీ భీకర వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో గత 24 గంటల వ్యవధిలో మహిళలు, చిన్నారులు సహా 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. దాడుల్లో వందలాదిగా గాయపడ్డారని పేర్కొంది. గురువారం నుంచి కొనసాగుతున్న భీకర దాడుల్లో మొత్తం 250 మంది మృత్యువాతపడ్డారని ఆరోగ్య విభాగం వివరించింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరపడంతో ఖాన్‌యూనిస్, ఉత్తర గాజా, జబాలియాలోని శరణార్థి శిబిరంలో మొత్తం 100 మంది మృతి చెందినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 100 మందిలో ఒకే కుటుంబానికి చెందిన 9 మంది ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు చిన్నారులు మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి మొదలైన ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 53 వేల మందికి పైగా చనిపోయినట్లు ఆరోగ్య విభాగం వెల్లడించింది. వీరిలో అత్యధికులు మహిళలు, చిన్నారులేనని వివరించింది. క్షతగాత్రుల సంఖ్య లక్షల్లోనే ఉంటుందని పేర్కొంది. ఉత్తర, మధ్య గాజాలోని వారిని నివాసాలు, టెంట్లు విడిచిపెట్టి వెళ్లాలని హెచ్చరికలు చేస్తూ భీకర దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ఆర్మీ కీలకమైన మరో ఆపరేషన్‌కు తెరతీసింది. లక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకునే ఆపరేషన్ 'గిడియన్ చారియట్స్'ను తమ సైన్యం పూర్తి సామర్థ్యంతో కొనసాగిస్తుందని రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లోనే వేలాదిగా ఇజ్రాయెల్ బలగాలు గాజాలో ప్రవేశించి ఆపరేషన్ మొద లుపెట్టనున్నాయి. ఇజ్రాయెల్ మిలటరీ ఆపరేషన్ ప్రకటనతో హమాస్ కాస్తంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా అన్ని అంశాలపైనా చర్చలకు సిద్ధమని ప్రకటించింది. ఖతార్ రాజధాని దోహాలో ఇజ్రాయెల్‌తో చర్చలకు హాజరవుతామని తెలిపింది. అయితే, పాలస్తీనా ఖైదీల విడుదల, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం సంపూర్ణ ఉపసంహరణ తమ కీలక డిమాండ్లని స్పష్టం చేసింది.




# యూకేలో ప్రపంచ సాంస్కృతిక వైవిధ్య దినోత్సవ వేడుకలు

**లండన్:** ప్రపంచ సాంస్కృతిక వైవిధ్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బ్రిటన్ పార్లమెంట్ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. హౌస్ ఆఫ్ లార్డ్స్ గా పిలువబడే యూకే పార్లమెంట్ ఎగువ సభలో రోహాంప్టన్ విశ్వవిద్యాలయ చాన్సలర్, యూకే మాజీ మంత్రి బారోనెస్ వర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు.. ఈ కార్యక్రమానికి చిలీ, బెలిజ్ జపాన్ తదితర దేశాలకు చెందిన పలువురు ప్రముఖులు, రాయబారులు, దౌత్యవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ దేశాలకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ అంతర్జాతీయ వేదికపై భారతీయ కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారత్‌కు చెందిన కళాకారులు ప్రార్థన నృత్యం, మోహినీ అట్టం, కరగట్టం, మిథిలా, జిజియా నృత్యం, గోవా సాంగ్స్‌తో అలరించారు. దీనిలో భాగంగా భారత మాజీ రాయభారి అభయ కుమార్ రాసిన ఆన్ ఎర్త్ గీతానికి హైదరాబాద్‌కు చెందిన రాగసుధ వింజమూరి భరతనాట్యం ప్రదర్శించారు. ఇక చిలీ సంప్రదాయ నృత్యాన్ని డేనియల్ పెరెజ్ మున్స్టర్ ఆధ్వర్యంలో ఆ దేశ రాయబార కార్యాలయం అధికారులు ప్రదర్శించారు. దీనిలోభాగంగా బారోనెస్ వర్మ ప్రసంగిస్తూ.. సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడంతో పాటు, అందులో శాంతిని పెంపొందించడానికి






దోహద పడే అంశాల గురించి ప్రస్తావించారు. ఇందుకు వివిధ దేశాలకు చెందిన భిన్న సంస్కృతులను ఏకతాటిపై తీసుకురావడానికి చేస్తున్న



కృషిని ఆమె ప్రశంసించారు. ఇది ప్రస్తుత సమాజంలో ఆహ్వానించదగ్గ పరిణామమని ఆమె స్పష్టం చేశారు.



## లష్కరే టాప్ టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్ హతం


లష్కరే టాప్ టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్ హతమయ్యాడు పాకిస్థాన్‌లో ఖలీద్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. లష్కరే కమాండర్లతో కలిసి ఖలీద్ పనిచేశాడు. 2006లో నాగపూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటనలో ఖలీద్ సూత్రధారి. నేపాల్‌లో ఉంటూ లష్కరే కార్యకలాపాలు నిర్వహించాడు. నాగపూర్, రాంపూర్, బెంగుళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఖలీద్‌కు పాకిస్థాన్ సర్కార్ భద్రత కల్పించింది.

# కాంగ్రెస్ మిమ్మల్ని అవమానిస్తోందా?..

## ఎంపీ శశి థరూర్ రియాక్షన్ ఇదే



**ఢిల్లీ:** ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న పాకిస్తాన్‌ను ప్రపంచ దేశాల్లో ఎండగట్టేందుకు ఏర్పాటు చేసిన అఖిలపక్ష నేతల్లో కేంద్ర ప్రభుత్వం తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సమర్థించుకున్నారు. తాను కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏ రాజకీయ కోణంలో చూడడం లేదు. ఇది దేశానికి సేవ చేయాల్సిన సమయం' అని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న పాకిస్తాన్ తీరును ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సహా ప్రపంచ దేశాల్లో ఎండగట్టడానికి, ఉగ్రవాదంపై భారత్ వైఖరిని వివరించడానికి కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష నేతలతో ఏడు బృందాలు ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రతిపాదించిన నాలుగు పేర్లను పక్కనపెట్టి, ఆ పార్టీ ఎంపీ శశి థరూర్‌ను ఎంపిక చేయడం సంచలనాత్మకంగా మారింది. అంతేకాకుండా ఓ బృందానికి శశి థరూర్ నేతృత్వం వహిస్తారని ప్రకటించడం గమనార్హం. ఈ ఎంపికపై శశిథరూర్ స్పందించారు. 'మాజీ విదేశాంగ వ్యవహారాల శాఖ అనుభవం కారణంగా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తాను ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించాలని అడిగారు. కిరణ్ రిజిజు అడిగిన వెంటనే నేను అందుకు అంగీకరించాను. ఇది దేశ సేవకు సంబంధించింది. దేశం సంక్షోభంలో ఉన్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం ఒక పౌరుడిని సహాయం కోరితే ఇంకేం సమాధానం ఇవ్వాలి?అని ప్రశ్నించారు. తాను తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ అసంతృప్తిగా ఉందా? అన్న ప్రశ్నకు ఆ విషయం పార్టీకి, కేంద్రానికి సంబంధించింది. మీరు కాంగ్రెస్‌ను అడగాలి' అని సూచించారు. పార్టీ మిమ్మల్ని అవమానించిందా? అన్న ప్రశ్నకు.. నన్ను అంత తేలికగా అవమానించలేరు. నా విలువ నాకు తెలుసని సమాధానమిచ్చారు. దేశంపై దాడి జరిగినప్పుడు, అందరం ఒకే స్వరం వినిపించడం, ఐక్యతగా నిలబడటం దేశానికి మంచిది. కేంద్రం ఆయనను దేశ ప్రతినిధిగా ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.




మహా పత్రిక




WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు ... NEWS | సోమవారం, హైదరాబాద్ | 19-05-2025

ANN తెలుగు


## యూట్యూబ్‌లో కొత్త సినిమా.. ఉచితంగానే స్ట్రీమింగ్

ప్రముఖ దర్శక కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ డైరెక్షన్‌లో ఆయన కుమారుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా నటించిన చిత్రం తల. తాజాగా ఈ చిత్రం యూట్యూబ్‌లో విడుదలైంది. అంకిత నస్కర్ హీరోయిన్‌గా యాక్ట్ చేసింది. రోహిత్, ఎస్తర్ నోరోన్హా, సత్యం రాజేష్, అజయ్, ముక్కు అవినాష్, రాజీవ్ కనకాల, ఇంద్రజ తదితరులు కీలకపాత్రలో నటించారు. నిర్మాత శ్రీనివాస్ గౌడ్. మదర్ సెంటిమెంట్‌తో అమ్మ రాజశేఖర్ ఈ మూవీని తెరకెక్కించాడు. ఆయన కుమారుడు రాగిన్ రాజ్‌కు ఇదే ఫస్ట్ సినిమా.. అయినప్పటికీ ఎలాంటి బెరుకు లేకుండా నటించాడు. ఈ మూవీలో రెండు పాటలకు తమన్ మ్యూజిక్ అందించడం విశేషం. అయితే, ఈ సినిమా ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. మొదట్లో అద్దె ప్రాతిపదికన అందుబాటులో ఉన్న ఈ చిత్రం ప్రస్తుతం ఉచితంగానే రన్ అవుతుంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ లేకుంటే యూట్యూబ్‌లో 'తల' సినిమాను చూడొచ్చు.



**కథ**

హీరో రాగిన్ రాజ్ తల్లి అనారోగ్యంతో బాధపడుతూ ఉంటుంది. ఆమె కోరిక మేరకు హీరో తండ్రి కోసం వెతుక్కుంటూ వెళ్తాడు. ఈ క్రమంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని దాటుకుని తండ్రిని కలుస్తాడు. తండ్రిని కలిసిన తర్వాత ఏం జరుగుతుంది? తండ్రి కుటుంబంలోని సమస్య ఏంటి? ఆ సమస్యను వారు ఎలా పరిష్కరిస్తారు? తనకు పరిచయమైన అమ్మాయి చివరిగా హీరోకు ఏమవుతుంది? అసలు హీరో తల్లి దండ్రులు కలుస్తారా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే వెండితెరపై ఈ చిత్రాన్ని చూడాల్సిందే!



## తొలిసారి ఖాకీ డ్రెస్‌లో కనిపించనున్న నయనతార

సౌత్ ఇండియా స్టార్ నటి నయనతార మంచి విజయాన్ని చూసి చాలా కాలమే అయ్యింది. ఆ మధ్య హిందీలో షారుక్‌ఖాన్‌కు జంటగా నటించిన జవాన్ చిత్రం సూపర్ హిట్ అయ్యింది. అయితే తమిళంలో ఈమె ఇటీవల నటించినా ఏ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. అంతేకాదు నయనతారను ప్రేక్షకులు తెరపై చూసి చాలా కాలమే అయ్యింది. ఆ మధ్య ఉమన్స్ సెంట్రిక్ కథా పాత్రలో నటించినా అన్నపూరిణి చిత్రం, ఇటీవల మాధవన్, సిద్ధార్థ్‌తో కలిసి నటించిన టెస్ట్ చిత్రాలు ఓటీటీకే పరిమితం అయ్యాయి. అవి కూడా పూర్తిగా నిరాశ పరిచాయి. దీంతో ఆమెను వెండి తెరపై చూడడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈమె చేతిలో ప్రస్తుతం అర డజన్‌కు పైగా చిత్రాలు ఉన్నా, ఇప్పట్లో ఏదీ తెరపైకి వచ్చేలా కనిపించడం లేదు. కాగా ప్రస్తుతం నయనతార నటిస్తున్న చిత్రాల్లో మూక్కుత్తి అమ్మన్ 2 (అమ్మోరు 2) ఒకటి. సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు సుందర్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వేల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఐసరి గణేష్ నిర్మిస్తున్నారు. ఇది రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రం అని సమాచారం. కాగా ఇంతకు ముందు మూక్కుత్తి అమ్మన్ చిత్రంలో నయనతార దేవతగా నటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా దానికి సీక్వెల్‌గా రూపొందుతున్న మూక్కుత్తి అమ్మన్ 2 చిత్రంలో నయనతార ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. అందులో ఒకటి దేవత పాత్ర కాగా, మరొకటి పోలీస్ అధికారి పాత్ర అని తెలిసింది. దీంతో ఈమె తొలిసారిగా ఖాకీ డ్రెస్‌లో కనిపించబోతున్నారన్నమాట. ఇంతకుముందు హిందీ చిత్రం జవాన్‌లో పోలీస్ అధికారిగా నటించిన అందులో ఖాకీ దుస్తులు ధరించలేదు. అలాగే నయనతార ద్విపాత్రాభినయం చేయడం ఇది రెండోసారి. ఇంతకుముందు ఐరా చిత్రంలో ద్విపాత్రాభియం చేశారు. కాగా మూక్కుత్తి అమ్మన్ 2 చిత్రంలో నయనతారతో పాటు ఇండియా యోగిబాబు సింగంపులి కన్నడ నటుడు దునియా విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రంలో గ్రాఫిక్స్ సన్నివేశాలు మరో హైలెట్‌గా ఉంటాయని సమాచారం.

## విరాట్ కోహ్లీకి ధన్యవాదాలు తెలిపిన సింగర్..

టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి ప్రముఖ సింగర్ రాహుల్ వైద్య కృతజ్ఞతలు తెలిపారు. తనను సోషల్ మీడియాలో అన్‌బ్లాక్ చేసినందుకు ధన్యవాదాలు చెబుతూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. కాగా.. గతంలో కోహ్లీ, అతని అభిమానులను ఉద్దేశించి జోకర్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచాడు. ఆ సమయంలో సింగర్ రాహుల్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో కోహ్లీ బ్లాక్ చేశాడు. ఈ విషయాన్ని సింగర్ కూడా వెల్లడించాడు. తాజాగా అన్‌బ్లాక్ చేయడంతో కోహ్లీపై ప్రశంసలు కురిపించారు సింగర్ రాహుల్ వైద్య. భారత క్రికెట్‌కు ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ వరుస పోస్టులు పెట్టారు. నన్ను అన్‌బ్లాక్ చేసినందుకు మీకు ధన్యవాదాలు.. ప్రపంచ క్రికెట్‌లో ఇప్పటివరకు చూసిన అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లలో మీరు ఒకరని కోహ్లీని కొనియాడారు. మీరు భారతదేశానికి గర్వకారణమని.. మిమ్మల్ని, మీ కుటుంబాన్ని ఆ దేవుడు ఎప్పుడు దీవించాలని కోరుకుంటున్నట్లు సింగర్ రాసుకొచ్చాడు.



గతంలో తలెత్తిన వివాదాన్ని ప్రస్తావిస్తూ..'నా భార్య, సోదరిని ఉద్దేశించి చాలా అసభ్యంగా కామెంట్స్ చేశారు. నా చిన్నకూతురు చిత్రాలను మార్ఫింగ్ చేశారు. నా కుటుంబానికి ద్వేషపూరిత సందేశాలను పంపిన వ్యక్తులకు ఆ దేవుడు కొంత జ్ఞానం ప్రసాదించుగాక. నేను కూడా అంతకంటే దారుణంగా స్పందించగలను. కానీ నేను అలా చేయను. ఎందుకంటే అది మరింత ప్రతికూలతకు కారణమవుతుంది. వికాస్ కోహ్లీ (విరాట్ సోదరుడు) మీరు నాకు ఏమి చెప్పినా నాకు చెడుగా అనిపించలేదు. ఎందుకంటే మీరు మంచివారని నాకు తెలుసు. మాంచెస్టర్ స్టేడియం వెలుపల మిమ్మల్ని కలవడం, నా పాట గురించి మీరు చెప్పిన మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. అందరు ప్రేమ, శాంతి ఉండాలని కోరుకుంటున్నా' అంటూ తన పోస్ట్‌లో వివరణ ఇచ్చారు. కాగా.. గతంలో విరాట్ కోహ్లీ అభిమానులు విరాట్ కంటే పెద్ద జోకర్లు అంటూ సింగర్ కామెంట్ చేశాడు. దీనిపై కోహ్లీ ఫ్యాన్స్ అతనిపై ఓ రేంజ్‌లో ఫైరయ్యారు.

## విజయ్ దేవరకొండ మొహంలా ఉంది.. ఆసక్తిగా తెలుగు ట్రైలర్



కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి , రుక్మిణీ జంటగా నటించిన తాజా చిత్రం 'ఏస్'. అరుముగ కుమార్ దర్శకత్వంలో ఈ సినిమాను తెరకెక్కించారు. 7సీఎస్ ఎంటర్‌టైన్మెంట్స్‌పై అరుముగ కుమార్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈ నెల 23న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తమిళ ట్రైలర్ రిలీజ్ చేసిన మేకర్స్ ప్రమోషన్ల జోరు పెంచారు. తాజాగా ఏస్ మూవీ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ ఫుల్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు విడుదల హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించు కుంది. పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్‌పై బి .శివప్రసాద్ ఈ సినిమాని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనున్నారు. దీంతో తమిళంతో పాటు తెలుగులోనూ ఒకే రోజు థియేటర్లలో విడుదల కానుంది. ఇంకేందుకు ఆలస్యం తెలుగు ట్రైలర్ చూసేయండి.

# క్రీడా వార్తలు SPORTS NEWS



## చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్.. విరాట్ కోహ్లీ రికార్డు బ్రేక్

టీమిండియా స్టార్ బ్యాటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు కేఎల్ రాహుల్ అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో అత్యంత వేగంగా 8,000 పరుగులు మైలు రాయిని అందుకున్న భారత ఆటగాడిగా రికార్డుల కెక్కాడు. ఐపీఎల్ 2025లో ఢిల్లీ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 33 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ రికార్డును రాహుల్ సాధించాడు. రాహుల్ 224 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్‌ను అందుకున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డు టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పేరిట ఉండేది. కోహ్లీ 243 ఇన్నింగ్స్‌ల్లో 8 వేల పరుగుల మైలు స్టోన్‌ను అందుకున్నాడు. తాజా మ్యాచ్‌తో కోహ్లీ రికార్డును కేఎల్ బ్రేక్ చేశాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన జాబితాలో వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం (213 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా.. రెండో స్థానంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం(218) కొనసాగుతున్నాడు. తర్వాతి స్థానాల్లో వరుసగా కేఎల్ రాహుల్, కోహ్లీ, పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (244) ఉన్నారు.

**రాహుల్ సూపర్ సెంచరీ..**

ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. రాహుల్ 65 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 112 పరుగులు చేశాడు. రాహుల్‌కు ఇది ఐదో ఐపీఎల్ సెంచరీ. రాహుల్ అద్భుత ఇన్నింగ్స్ ఫలితంగా ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. రాహుల్‌తో పాటు అభిషేక్ పోరెల్(30), అక్షర్ పటేల్(25), స్టబ్స్(21) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయికిషోర్, ప్రసిద్ధ్ కష్ణ తలా వికెట్ సాధించారు.





## ఢిల్లీపై ఘన విజయం

### ప్లే ఆఫ్స్‌కు గుజరాత్ టైటాన్స్

ఐపీఎల్ 2025లో ప్లే ఆఫ్స్‌లో గుజరాత్ టైటాన్స్ అడుగుపెట్టింది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆదివారం అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో గుజరాత్ ఘన విజయం సాధించింది. దీంతో తమ ప్లే ఆఫ్స్ బెర్త్‌ను గుజరాత్ టీమ్ ఖరారు చేసుకుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్(18 పాయింట్లు) అగ్రస్థానంలో కొనసాగుతోంది.

గుజరాత్ విజయంతో ఆర్సీబీ(17 పాయింట్లు), పంజాబ్ కింగ్స్(17 పాయింట్లు) సైతం ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. మరో స్థానం కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు పోటీపడుతున్నాయి.

**ఓపెనర్ల విధ్వంసం..**

ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ధేశించిన 200 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ వికెట్ నష్టపోకుండా 19 ఓవర్లలోనే ఊదిపడేసింది. గుజరాత్ ఓపెనర్లే మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. సాయిసుదర్శన్(58 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 108 నాటౌట్) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్(53 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 93 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఢిల్లీ బౌలర్లలో ఒక్కరూ కనీసం వికెట్ సాధించలేకపోయారు. రాహుల్ సెంచరీ వృథా..ఇక తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో కేఎల్ రాహుల్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. రాహుల్ 65 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 112 పరుగులు చేశాడు. రాహుల్‌కు ఇది ఐదో ఐపీఎల్ సెంచరీ. ఇక రాహుల్‌తో పాటు అభిషేక్ పోరెల్(30), అక్షర్ పటేల్(25), స్టబ్స్(21) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయికిషోర్, ప్రసిద్ధ్ కష్ణ తలా వికెట్ సాధించారు.

## రాజస్థాన్‌పై విజయం

### ప్లే ఆఫ్స్‌కు చేరువలో పంజాబ్

ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆదివారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్(17 పాయింట్లు) రెండో స్థానానికి చేరుకుంది. ఈ ఏడాది సీజన్‌లో శ్రేయస్ టీమ్‌కు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. రెండింటిలో ఓ మ్యాచ్‌లో విజయం సాధించినా చాలు పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది.



**వధేరా, శశాంక్ మెరుపులు**

ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోర్ చేసింది. పంజాబ్ బ్యాటర్లలో నేహాల్ వధేరా(37 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 70), శశాంక్ సింగ్(30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. శ్రేయస్ అయ్యర్(30), ఒమర్జాయ్(21), ప్రభుసిమ్రాన్ సింగ్(21) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే రెండు, మఫాక, పరాగ్, మధ్వాల్ తలా వికెట్ సాధించారు.

**ఆరంభం వచ్చినా..**

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేయగల్గింది. లక్ష్య చేధనలో రాజస్థాన్ ఓపెనర్లు(50), వైభవ్ సూర్యవంశీ(40) అద్భుతమైన ఆరంభం అందించారు. తొలి వికెట్‌కు 76 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత ధ్రువ్‌జురెల్(53) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. పంజాబ్ బౌలర్లలో హార్‌ప్రీత్ బ్రార్ మూడు వికెట్లు పడగొట్టగా.. జాన్సెన్, ఒమర్జాయ్ తలా రెండు వికెట్లు సాధించారు.

## చరిత్ర సృష్టించిన పంజాబ్ కింగ్స్..

### ముంబై రికార్డు బద్దలు



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు మరోసారి చెలరేగారు. జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆరంభంలో 34 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన పంజాబ్ ఆ తర్వాత తిరిగి పుంజుకుంది. రాజస్థాన్ బౌలర్లపై పంజాబ్ బ్యాటర్లు విరుచుకుపడ్డారు. పంజాబ్ బ్యాటర్లలో నేహాల్ వధేరా( 37 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 70) టాప్ స్కోరర్‌గా నిలవగా.. శశాంక్ సింగ్(30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్), శ్రేయస్ అయ్యర్(30), ఒమర్జాయ్(21), ప్రభుసిమ్రాన్ సింగ్(21) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ ఓ అరుదైన రికార్డును తమ ఖాతాలో వేసుకుంది. జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో అత్యధిక ఐపీఎల్ స్కోర్ సాధించిన జట్టుగా పంజాబ్ నిలిచింది. ఇప్పటివరకు ఈ రికార్డు ముంబై ఇండియన్స్ పేరిట ఉండేది. ఈ వేదికపై గతంలో రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 2 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. తాజా మ్యాచ్‌తో ముంబై రికార్డును శ్రేయస్ సేన బ్రేక్ చేసింది.

అదేవిధంగా ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో మిడిలార్డర్ నంబర్ 4 నుంచి నంబర్ 7 వరకు మొత్తం కలిపి అత్యధిక పరుగులు చేసిన జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు నంబర్ 4 నుంచి నంబర్ 7 వరకు కలిపి మొత్తంగా 180 పరుగులు చేశారు. ఇంతకుముందు ఈ రికార్డు ముంబై ఇండియన్స్(174) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో ముంబైని పంజాబ్ అధిగమించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com